Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 135 పేజీలు 8 వెల : 5 ఆదివారం 16 నవంబర్ 2025






## మన చిన్న కమ్మ ఎక్కడ?

విశాఖ సదస్సులో కనిపించడంలేదు

వైసీపీ నేత అంబటి రాంబాబు ఎద్దేవా




## విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

బీఆర్ఎస్ కార్యకర్తపై

కాంగ్రెస్ గూండాల దాడి

మాజీ మంత్రి కేటీఆర్

తీవ్ర ఆగ్రహం



## రాష్ట్ర నాయకత్వానికి రాహుల్, ఖర్గే మార్గనిర్దేశం

**భవిష్యత్తులో అన్ని ఎన్నికల్లోనూ గెలవాలని**

**నవీన్‌యాదవ్‌తో పార్టీ పెద్దలను కలిసిన సీఎం రేవంత్ తదితరులు**

దిల్లీ: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధించిన నవీన్‌యాదవ్‌ను, ఆయన విజయానికి సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కృషి చేసిన పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, మల్లికార్జునఖర్గే అభినందించారు. శనివారం నవీన్‌కుమార్‌ను వెంటబెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లు... లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీవేణుగోపాల్‌లను కలిశారు. వారికి పార్టీ అభ్యర్థి సాధించిన ఘనవిజయం, అందుకోసం నాయకులు, శ్రేణులు శ్రమించిన తీరును వివరించారు. ఈ సందర్భంగా అగ్రనేతలంతా మున్ముందు రాబోయే అన్ని ఎన్నికల్లోనూ ఇదే తరహా విజయాన్ని సొంతం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. మల్లికార్జున ఖర్గేకు పుష్పగుచ్ఛం అందిస్తున్న రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్. చిత్రంలో నవీన్‌యాదవ్, భట్టి అనంతరం విలేకర్లతో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ... "జూబ్లీహిల్స్‌లో వచ్చిన తీర్పు రాష్ట్రంలో రెండేళ్లుగా సాగుతున్న ప్రజాపాలనపై ప్రజలంతా సంతృప్తిగా ఉన్నారన్న సందేశాన్ని ఇచ్చింది. ఇదే ఉత్సాహంతో రాబోయే జీహెచ్‌ఎంసీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుంది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలన్న అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలు వచ్చే మంత్రిమండలి సమావేశంలో చర్చించి... నిర్ణయం తీసుకుంటారు. బీసీలకు 42% రిజర్వేషన్లకు కాంగ్రెస్ ఇప్పటికీ కట్టుబడి ఉంది. ఈ అంశంపై కాంగ్రెస్‌కున్న నిబద్ధత ఇతర ఏ పార్టీలకూ లేదు. రిజర్వేషన్ల సాధనకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలను, భాజపా సృష్టించిన అడ్డంకులను ప్రజలంతా గమనించారు" అని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ డబ్బు వెదజల్లి గెలిచిందన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపణలను తోసిపుచ్చారు. డిపాజిట్లు కోల్పోయిన పార్టీ నేతల వ్యాఖ్యలకు విలువ లేదని వ్యంగ్యంగా అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నవీన్‌యాదవ్ మాట్లాడుతూ... ప్రజాసేవ చేసుకోవడానికి అవకాశం కల్పించిన పార్టీ పెద్దలకు ధన్యవాదాలు తెలుపుకొనేందుకు తాను దిల్లీ వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలు తనను భారీ మెజార్టీతో ఆశీర్వదించడంపట్ల పార్టీ పెద్దలు సంతోషం వ్యక్తంచేశారన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్తలపై కాంగ్రెస్ వారు దాడి చేశారన్న కేటీఆర్ వ్యాఖ్యలను ఆయన తోసిపుచ్చారు.



అంచనాలకు మించి పెట్టుబడుల వెల్లువ

పారిశ్రామికవేత్తలను ఆకట్టుకోవడంలో సఫలం

సక్సెస్ వెనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర కృషి

## జెరెమీ జుర్గెన్స్‌తో మంత్రి లోకేశ్ భేటీ



## బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు

అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు

కుల రాజకీయాలను తిరస్కరించింది

సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ



## 3 రోజుల్లో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు

విశాఖ సదస్సు అంచనాలకు మించి రాబడులు

16.31 లక్షల ఉద్యోగాల కల్పనకు అవకాశం

సీఎం చంద్రబాబు సమక్షంలోనే ఒప్పందాలు

విజయవంతంగా ముగిసిన సీఐఐ సదస్సు

మూడు రోజుల పాటు జరిగిన ఈ పెట్టుబడుల మేళాలో సింహభాగం ఒప్పందాలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే జరగడం విశేషం. మొత్తం 123 ఎంఓయూల ద్వారా రూ.7,63,210 కోట్ల పెట్టుబడులు సీఎం సమక్షంలోనే ఖరారయ్యాయి. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా ఇతర మంత్రులు కూడా తమ వంతు కృషి చేసి 490 ఎంఓయూల ద్వారా రూ.5,62,506 కోట్ల పెట్టుబడులను సాధించారు.

## '5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సిందే

లేకుంటే పరువు నష్టం దావా వేస్తా'

బీబీసీకి డొనాల్డ్ ట్రంప్ అల్టిమేటం



## ఐరాసాలో సంస్కరణలు చేయాలి

మరింత పారదర్శకంగా పని చేయాలి

ఐరాసా భారత రాయబారి పర్వతనేని హరీశ్

ఆఫ్రికా ఖండానికి శాశ్వత సభ్యత్వం కల్పించాలి

15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఎందుకు?

భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండ్డే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు.



# బీహార్ నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి

**బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు**

**అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు**

**కుల రాజకీయాలను తిరస్కరించింది**

**సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ**




నర్మదా: వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీలైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

# '5 బిలియన్ డాలర్లు చెల్లించాల్సిందే




న్యూఢిల్లీ: ప్రముఖ అంతర్జాతీయ వార్తా ప్రసార సంస్థ బీబీసీ తనకు క్షమాపణలు చెప్పినా ఆ సంస్థపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమైనట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. బీబీసీపై బిలియన్ నుంచి 5 బిలియన్ల డాలర్ల వరకు పరువు నష్టం దావా వేయనున్నట్లు ట్రంప్ వెల్లడించారు. వచ్చే వారం కేసు వేయనున్నట్లు చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ ఎయిర్?ఫోర్స్? వన్?లో మాట్లాడుతూ, బీబీసీ ఇప్పటికే తనకు క్షమాపణ చెప్పింది కానీ పరిహారం చెల్లించడానికి నిరాకరించిందన్నారు. అందుకే వచ్చే వారం పరువు నష్టం దావా వేయాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.మేము బీబీసీ మీద దావా వేస్తాం. మేము వారిపై 1-5 బిలియన్ డాలర్ల మేర దావా వేస్తాం. బహుశా వచ్చే వారం ఎప్పుడైనా ఈ దావా వేస్తాం. మనం అలానే చేయాలి. ఎందుకంటే వారు మోసం చేశారు. నా నోటి నుంచి వచ్చిన పదాలను మార్చారు. తప్పుడు అర్థం వచ్చేలా దాన్ని పబ్లిష్ చేశారు. చివరకు అది ఎడిటింగ్ లోపం చెప్పి క్షమాపణలు అడిగారు. కానీ నాకు జరిగిన నష్టానికి పరిహారం చెల్లించడానికి నిరాకరించారు. అందుకే వారిపై దావా వేయాలని ఆలోచిస్తున్నా. ఈ విషయంపై త్వరలోనే బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్‌తో మాట్లాడుతానని అన్నారు. బీబీసీ తప్పుగా ఎడిట్? చేసిన క్లిప్?ను ఉపసంహరించుకుని, క్షమాపణ చెప్పి, పరిహారం చెల్లించాలని, లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, గతంలోనే ట్రంప్ న్యాయవాదులు హెచ్చరించారు. ఇందుకోసం శుక్రవారం రాత్రి 10 గంటల వరకు గడువు ఇచ్చారు.ట్రంప్? 2021 జనవరి 6న ఓ ప్రసంగం చేశారు. అందులో అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ 'ఫైట్? లైక్ హెల్?' అని చెప్పారు. కానీ బీబీసీ ఆ మాటలను తప్పు అర్థం వచ్చేలా మార్చింది. డొనాల్డ్? ట్రంప్ హింసాత్మక చర్యలకు ప్రత్యక్షంగా పిలుపునిచ్చారు అనే తప్పుడు అభిప్రాయం కలిగేలా చేసింది. దీనితో వివాదం చెలరేగింది.చివరకు బీబీసీ తన తప్పును ఒప్పుకుంది. ఆ తప్పుడు ఎపిసోడ్?ను ఉపసంహరించుకున్నట్లు బీబీసీ తెలిపింది. ఆ తరువాత బీబీసీ డైరెక్టర్? జనరల్? టిమ్ డేవి, న్యూస్ చీఫ్? డెబోరా టర్నెస్? రాజీనామాలు చేయాల్సి వచ్చింది. చివరికి బీబీసీ ఛైర్మన్ సమీర్ షా క్షమాపణలు చెబుతూ వైట్?హౌస్?కు వ్యక్తిగతంగా లేఖ పంపారు. బీబీసీ న్యాయవాదులు ట్రంప్ న్యాయబృందాన్ని కూడా సంప్రదించారు. అయితే తప్పు చేసినందుకు క్షమాపణలు చెప్పిన బీబీసీ, పరువు నష్టం దావాకు ఆస్కారం లేదని తేల్చిచెప్పింది. దీనితో ట్రంప్?నకు చిర్రెత్తుకు వచ్చింది. 'బీబీసీ ప్రజలను మోసం చేసిందంటూ' ధ్వజమెత్తారు. పరువు నష్టం దావా వేయకపోతే, ఇతరుల విషయంలోనూ వార్తా సంస్థలు ఇలానే ప్రవర్తించే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు.ట్రంప్ దావా వేస్తామని చెప్పినప్పటికీ కొన్ని చట్టపరమైన అడ్డంకులు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. యూకేలో పరువు నష్టం కేసు దాఖలు చేయడానికి ఇప్పటికే గడువు ముగిసింది. ఎందుకంటే సదరు డాక్యుమెంటరీ ప్రసారం అయ్యి ఒక ఏడాది గడిచిపోయింది. పైగా యూకేలో పెద్ద మొత్తంలో (1-5 బిలియన్ డాలర్లు) పరిహారం అందించడం చాలా అరుదు. పైగా బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీ వల్ల తన పరువుకు నష్టం కలిగిందని నిర్ధరించడం చాలా కష్టం అని నిపుణులు చెబుతున్నారు.

# 3 రోజుల్లో రూ. 13 లక్షల కోట్ల పెట్టుబడులు




అమరావతి: ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ప్రగతిలో విశాఖ సాగర తీరం సరికొత్త చరిత్రను లిఖించింది. రాష్ట్ర ప్రభుత్వం, సీఐఐ సంయుక్తంగా నిర్వహించిన 30వ భాగస్వామ్య సదస్సు అంచనాలకు మించి అద్భుత విజయం సాధించింది. రాష్ట్రానికి పెట్టుబడుల సునామీని తీసుకొచ్చింది. మూడు రోజుల పాటు జరిగిన ఈ సదస్సులో ఏకంగా రూ.13,25,716 కోట్ల విలువైన పెట్టుబడులపై ఒప్పందాలు (ఎంఓయూలు) కుదిరాయి. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో 16,31,188 మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభించనున్నాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది.వాస్తవానికి ఈ సదస్సును రెండు రోజుల పాటు నిర్వహించాలని ప్రభుత్వం మొదట భావించింది. సుమారు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనా వేసింది. అయితే, పారిశ్రామికవేత్తల నుంచి అనూహ్య స్పందన రావడంతో సదస్సును మరో రోజు పొడిగించాల్సి వచ్చింది. పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశీ సంస్థలు భారీగా తరలిరావడంతో అంచనాలను మించి ఏకంగా 30 శాతం అధికంగా, అంటే రూ.13 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి రావడం ప్రభుత్వ వర్గాల్లోనూ కొత్త ఉత్సాహాన్ని నింపింది.కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. క్రమం తప్పకుండా రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశాలు నిర్వహిస్తూ పరిశ్రమలకు శరవేగంగా అనుమతులు మంజూరు చేశారు. దీనికి కొనసాగింపుగా, రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి స్వయంగా సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించి పారిశ్రామికవేత్తలను సదస్సుకు ఆహ్వానించారు. ఈ కృషి ఫలించి భాగస్వామ్య సదస్సు రికార్డు స్థాయి విజయాన్ని నమోదు చేసింది.మూడు రోజుల పాటు జరిగిన ఈ పెట్టుబడుల మేళాలో సింహభాగం ఒప్పందాలు ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలోనే జరగడం విశేషం. మొత్తం 123 ఎంఓయూల ద్వారా రూ.7,63,210 కోట్ల పెట్టుబడులు సీఎం సమక్షంలోనే ఖరారయ్యాయి. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా ఇతర మంత్రులు కూడా తమ వంతు కృషి చేసి 490 ఎంఓయూల

ద్వారా రూ.5,62,506 కోట్ల పెట్టుబడులను సాధించారు. సదస్సులో తొలి రోజు రూ.3.65 లక్షల కోట్లు, రెండో రోజు రూ.3.49 లక్షల కోట్లు, చివరి రోజు రూ.48,430 కోట్ల విలువైన ఒప్పందాలు కుదిరాయి.ఈ సదస్సు ద్వారా మొత్తం 12 కీలక రంగాల్లోకి పెట్టుబడుల ప్రవాహం రానుంది. ఇందులో ఇంధన, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాలు అత్యధిక పెట్టుబడులను ఆకర్షించాయి. మొత్తం మీద, విశాఖ భాగస్వామ్య సదస్సు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వానికి లభించిన గొప్ప విజయంగా నిలుస్తోంది. ఈ ఒప్పందాలు క్షేత్రస్థాయిలో కార్యరూపం దాలిస్తే రాష్ట్ర ఆర్థిక ముఖచిత్రం మారడంతో పాటు, నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# ఐరాసాలో సంస్కరణలు చేయాలి




న్యూఢిల్లీ: ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో సంస్కరణలు చేయాలని భారత్ మరోసారి డిమాండ్ చేసింది. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీలకు దేశాలను ఎంపిక చేసే ప్రక్రియలో మరింత పారదర్శకత అవసరమని పేర్కొంది. భద్రతా మండలి ఉగ్రవాద వ్యతిరేక కమిటీ వైస్ ఛైర్ హోదాతో పాటు తాలిబన్లపై ఆంక్షల కమిటీకి ఛైర్ హోదాలో పాకిస్థాన్ ఉండటాన్ని ఉద్దేశించి ఐరాసలోని భారత రాయబారి పర్వతనేని హరీశ్ పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఐరాస భద్రతామండలి పని విధానాల'పై న్యూయార్క్‌లోని ఐరాస ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బహిరంగ చర్చలో ఆయన ప్రసంగించారు. అనుబంధ విభాగాలు, కమిటీల్లోని కీలక హోదాలకు దేశాలను ఎంపిక చేసే అవకాశాన్ని స్వప్రయోజనాలు, సంకుచిత భావనల కోసం పాకులాడే భద్రతా మండలి సభ్యదేశాలకు ఇవ్వకూడదని అన్నారు. స్వార్థపూరిత ఆలోచనలు కలిగిన దేశాలకు ఐరాస భద్రతా మండలిలో చోటు లేకుండా చేస్తేనే, దాని అసలు లక్ష్యాలు నెరవేరుతాయని పర్వతనేని హరీశ్ అన్నారు. భద్రతా మండలి అనుబంధ విభాగాలు, కమిటీల్లో ఉండ్టే దేశాల భుజస్కంధాలపై కీలకమైన బాధ్యతలు ఉంటాయన్నారు. ప్రపంచ శాంతి భద్రతల నిర్వహణ అనే పెద్ద బాధ్యత భద్రతామండలి భుజాలపై ఉన్నప్పటికీ, అందులో 15 దేశాలకే శాశ్వత సభ్యత్వం ఉండటంపై పర్వతనేని హరీశ్ ఆందోళన వ్యక్తం చేశారు. భద్రతామండలి శాశ్వత సభ్యదేశాల సంఖ్యను మరింత పెంచితే, దాని పనితీరు మరింత ప్రభావవంతంగా, జవాబుదారీగా, పారదర్శకంగా ఉంటుందన్నారు. భద్రతామండలి ఆధ్వర్యంలోని ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు పెద్దసంఖ్యలో బలగాలను భారత్ సమకూరుస్తోందని ఆయన గుర్తు చేశారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాల నిర్వహణపై అదనపు భారాన్ని మోపేలా ఉండే 'క్రిస్మస్ ట్రీ మ్యాన్‌డేట్'కు బదులుగా సాదాసీదాగా ఉండే 'వెనీలా మ్యాన్‌డేట్'కు మారిపోవడం మంచిదన్నారు. ఐరాస శాంతి పరిరక్షణ దళాలకు బలగాలను అందించే స్థాయిని బట్టి దేశాలకు ఇన్‌పుట్ నిధుల కేటాయింపును పెంచాలని ఆయన కోరారు.



# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

హైదరాబాద్:విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మిడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మిడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# కూరగాయల సాగుకు ప్రోత్సాహం

హైదరాబాద్: రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025%-%26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ.9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ.24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ.9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు%-%విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలను కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుంది. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంచి మార్కెట్లలో ధరలను స్థిరంగా ఉంచేందుకు ఈ ప్రోత్సాహక పథకం కీలకమవుతుందని వ్యవసాయశాఖ అంచనా వేస్తోంది.

# 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు

**ఈసీని అధికార పార్టీ శాఖలా మార్చేశారు**

**ప్రజల్లో ఈ భావన నానాటికి పెరుగుతోంది**

**సంస్థల పేరు మార్చే పోటీ మొదలైంది**

**సమాజ్?వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్**

**ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు**



పాట్నా: బిహార్ ఎన్నికల ఫలితాల అనంతరం సమాజ్?వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల వ్యవస్థపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించిన ఆయన, తమను 2027లో ఓడిస్తామంటూ కొత్త కథలు చెబుతున్నారంటూ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేయగా, ఉత్తర్?ప్రదేశ్?లో ఎన్నికలు మరో రెండేళ్ల సమయం ఉన్నా ఇప్పటి నుంచే అక్కడ రాజకీయాలు వేడెక్కుతున్నట్లు కనిపిస్తున్నాయి.లఖ్?నవూలోని అధికార వ్యవస్థకు పోటీగా కొంతమంది నాయకులు ఇప్పుడు సంస్థల పేర్లు మార్చడానికే పోటీ పడుతున్నారని అఖిలేశ్ ఎద్దేవా చేశారు. ఎన్నికల సంఘాన్ని కూడా అధికార పార్టీ శాఖలా మార్చేశారన్న భావన ప్రజల్లో పెరుగుతోందని పరోక్షంగా అన్నారు. పేర్లు ప్రస్తావించకపోయినా, ఇటీవల ఉత్తర్?ప్రదేశ్ ఎన్నికల్లో ప్రజాభిమానాన్ని కోల్పోయిన నాయకులే ఇప్పుడు తిరిగి రాబోయే విజయాల కథలు రాస్తున్నారని ఆయన దుయ్యబట్టారు."లఖ్?నవూలో పేర్లు మార్చడంలో పోటీ పెరిగిపోయింది. ఇప్పుడు ఎన్నికల సంఘానికీ వికాస్ అని పేరు పెట్టేశారట! గత ఎన్నికల్లో ఓడిపోయినవాళ్లు 24లో మేమే ఓడించాం. 27లో మేమే తొలగిస్తాం, సొంత పీడీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం అంటూ కొత్త కథలు చెబుతున్నారు" అని అఖిలేశ్ పోస్ట్ చేశారు. ఇదే వ్యాఖ్యను ఆయన ఇటీవల జరిగిన ఒక బహిరంగ సభలో కూడా పునరుద్ఘాటించారు."ఫైజాబాద్ పేరును మార్చినట్టు, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా వికాస్ అని పిలుస్తున్నారు. కానీ ప్రజలు మోసపోరు. '24లో వారిని ఓడించాం 27లో మరింత బలంగా ఎదుగుతాం. పీడీఏ ప్రభుత్వం తెస్తాం' అని చెబుతుంటే ప్రజలు నమ్ముతున్నారా లేదా వారికి బాగా తెలుసు" అని ఇటీవల అన్నారు. అయితే ఇప్పుడు అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యల తర్వాత రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. అఖిలేశ్ యాదవ్ ఇప్పుడు స్పష్టంగా సమాజ్?వాదీ పార్టీని 2027 సమరానికి సిద్ధం చేస్తున్నట్లు రాజకీయ నిపుణులు చెబుతున్నారు. తమ కోర్ ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడంతో పాటు, బీఎస్పీ ఖాళీ చేసిన స్పేస్‌ను ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారని అభిప్రాయపడుతున్నారు.అయితే అంతకుముందు మరో పోస్ట్ పెట్టారు. బిహార్ ఎన్నికల ఫలితాలకు సంబంధించి మాట్లాడారు. బీజేపీ ఎన్నికల కుట్ర మరోసారి బయటపడిందని వ్యాఖ్యానించారు. అందుకే బిహార్?లో వాళ్లు వాడిన ట్రిక్? బంగాల్?, తమిళనాడు, ఉత్తర్?ప్రదేశ్ సహా ఇతర రాష్ట్రాల్లో అది సాధ్యం కాదని తెలిపారు. ఇకపై అలాంటి ఆడనివ్వమని చెప్పారు. సీసీటీవీ లాగా, తమ పీపీటీవీ ఉంటుందని చెప్పారు. తమ వాచ్‌డాగ్ అప్రమత్తంగా ఉండి బీజేపీ ప్రణాళికలను అడ్డుకుంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా బీజేపీ ఒక పార్టీ కాదని, మోసమని ఆరోపించారు.

## జెరెమీ జుర్గెన్స్‌తో మంత్రి లోకేశ్ భేటీ

విశాఖపట్టణం:ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, సైబర్‌సెక్యూరిటీ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం - డబ్ల్యూఈఎఫ్) సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. విశాఖపట్నంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను, భవిష్యత్ ప్రణాళికలను ఆయన వివరించారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "2070 నాటికి కర్బన ఉద్గార రహిత దేశంగా మారాలన్న భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరాలు రెట్టింపు కానున్న నేపథ్యంలో, పునరుత్పాదక ఇంధన వనరులపై ఆధారపడటం అత్యవసరం. మేము మార్పు కోసం వేచి చూడటం లేదు, మార్పును ముందుండి నడిపిస్తున్నాం. రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్నదే మా సంకల్పం" అని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30 శాతం వాటాను ఏపీ నుంచే అందించాలని ధ్యేయంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇవి కేవలం గణాంకాలు కావని, రాష్ట్ర విద్యుత్ భద్రతకు, ఆర్థిక ప్రగతికి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆయన వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి లోకేశ్ అన్నారు. "అక్టోబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కాలంలోనే భారతదేశంలో 369 మిలియన్లకు పైగా సైబర్ దాడులు నమోదయ్యాయి. 2033 నాటికి ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడుల వల్ల కలిగే నష్టం 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఇది అత్యంత ఆందోళనకరమైన విషయం. ఈ దాడులు కీలక మౌలిక సదుపాయాలకు, ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పుగా మారతాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వేగంగా ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ వంటి కీలక రంగాలకు పటిష్టమైన సైబర్ భద్రత కల్పించడం అత్యంత ప్రాధాన్యతాంశమని లోకేశ్ పేర్కొన్నారు.

# మన చిన్న కమ్మ ఎక్కడ?

అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సును ప్రస్తావిస్తూ ఆయనపై సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేశారు.తన అధికారిక ఎక్స్ ఖాతాలో అంబటి రాంబాబు నేడు ఓ పోస్ట్ పెట్టారు. "విశాఖపట్నంలో ఆర్భాటంగా జరిగిన సమ్మిట్‌లో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించలేదేంటబ్బా! అని ఆయన ప్రశ్నించారు. ఈ ట్వీట్‌కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో పాటు పవన్ కల్యాణ్‌ను కూడా ఆయన ట్యాగ్ చేశారు. ప్రస్తుతం అంబటి చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మరోవైపు కూటమి ప్రభుత్వంపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో తమ అధినేత జగన్మోహన్ రెడ్డి విశాఖను బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్‌తో పోటీపడే నగరంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారని గుర్తుచేశారు. కానీ కూటమి నేతలు అధోగతి పాలుచేస్తున్నారని వ్యాఖ్యానించారు. "బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ తో పోటీపడే విధంగా విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తానని జగన్ గారు చెప్పారు.

## రోడ్డు విస్తరణ పెంచి, డివైడర్లు ఏర్పాటు చేయాలి



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**

సి.బెళగల్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణం వెడల్పు 40 అడుగులకు పెంచి, రోడ్డు మధ్యలో డివైడర్లు ఏర్పాటు చేయాలని శనివారం సిపిఐ బెలగల్ మండల సమితి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యవర్గ సభ్యుడు రాజు, జిల్లా సమితి సభ్యుడు శ్రీరాములు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా మండల కేంద్రంలో ప్రధాన రహదారి లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, రోడ్డు నిర్మాణం కోసం గతంలో అనేకసార్లు ఆందోళన నిర్వహించామన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రధాన రహదారి నిర్మాణం చేపట్టిన కేవలం 20 అడుగుల వెడల్పుతో నిర్మాణం చేపడుతున్నారని, మొన్నటి వరకు రోడ్డు వెడల్పు 23 అడుగులతో నిర్మిస్తున్నామని తెలిపిన అధికారులు, ఇప్పుడు కేవలం 20 అడుగుల వెడల్పుతో నిర్మిస్తున్నారని,దీని ప్రభావం వలన ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతాయని, దీని ప్రభావం వలన ప్రమాదలు జరిగే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీల్ రెడ్డికి రోడ్డు విస్తరణ చేయాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం సిపిఐ నేతలు గ్రామ ప్రజలతో కలిసి ఎంపీడీవో కార్యాలయం చేరుకొని, ప్రస్తుతం నిర్మిస్తున్న రోడ్డు వలన ఎదురయ్యే సమస్యలను ఎంపీడీవోకు వివరించారు. అనంతరం ఎంపీడీఓ రాణెమ్మ కి వినతి పత్రం అందజేశారు. ఆర్ అండ్ బి అధికారులు, మండల స్థాయి అధికారులు రోడ్డు సమస్యను పది రోజులలోపు పరిష్కరించకపోతే మండల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మల్లికార్జున, నాయకులు మల్లన్న, పక్కిరన్న, చిన్న నాగన్న, రాముడు, పెద్ద నాగన్న, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు పుస్తక పఠనం చేయాలి: ఎంపీడీఓ రాణెమ్మ



**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**

పుస్తకం ఒక మంచి నేస్తమని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటినుంచే అలవర్చుకోవాలని సి.బెళగల్ ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు. శనివారం సి.బెళగల్ గ్రంథాలయం నందు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ చినిగిన చొక్కా అయినా తొడుక్కో-ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఒక మంచి మాట పుస్తకం విలువను, ఆవశ్యకతను తెలియజేస్తుందన్నారు. పుస్తకం ఒక మంచి నేస్తమని పుస్తకాలను చదివే అలవాటు చిన్నప్పటినుంచే అలవర్చుకోవాలని, నేటి చరిత్ర భావితరాలకు అందించే ఒక అద్భుతమైన రూపమే పుస్తకమని అన్నారు. అనంతరం డిప్యూటీ ఎంపీడీఓ మహేశ్వరి మాట్లాడుతూ అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానమని జ్యోతిని మనలో వెలిగించి ముందుకు నడిపే సాధనమే పుస్తకమని తెలిపారు. విద్యార్థులు, యువత ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని, తద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామలమ్మ, లైబ్రరీన్ అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## నామకరణ మహోత్సవం

**ఉత్తేజిత (శ్రీశైలం ప్రతినిధి )**



నవంబర్ 15వ తేదీన నంద్యాల జిల్లా పాములపాడు మండలం మిట్ట కందాల గ్రామం చాకలి సంద్ర రాజు. రమ్యల. కుమార్తె కు. అర్చక స్వాములు వేదమంత్రాలతో ధన్వి శ్రీ అని నామకరణం చేశారు. ఈ నామకరణ మహోత్సవ కార్యక్రమానికి . జేజమ్మ. రజక సుబ్బమ్మ. అవ్వ శశిరేఖ తాత హనుమంతు. చిన్నమ్మ గీత. బంధుమిత్రులు తోటి స్నేహితులు. మొదటి సంతానం ఇంటికి లక్ష్మీదేవి పుట్టింది అని. సంతోషం వ్యక్తం చేశారు

## బాపట్ల ఎమ్మెల్యే అనుచరుడు సుబ్రహ్మణ్యం గుప్తా కోల్డ్ స్టోరేజ్ లో 1.89 లక్షలు కేజీలు గో మాంసం పట్టబడడం బాధాకరం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు నవంబర్ 15 శనివారం నియోజకవర్గం ఎమ్మిగనూరు టౌన్ నందు వెలసిన జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ఉప కార్యాలయం నందు నేడు విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ అధ్యక్షులు శావల బుజ్జిబాబు మాదిగ,జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు గౌరవ అధ్యక్షులు పెద్దముష్టి అబ్రహం మాదిగలు మాట్లాడుతూ... గత వారం క్రితం విశాఖపట్నం,బాపట్ల టిడిపి ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు సుబ్రహ్మణ్యం గుప్తా కోల్డ్ స్టోరేజ్ లో దాదాపుగా 1.89 లక్షలు గో మాంసం వీఆర్ఐ అధికారులకు పట్టు పడడం ఆశ్చర్యకరం. గతంలో ఓ దళితుడు క్యారియర్ బాక్స్ లో గోమాంసం తీసుకోవెళ్లాడని ఊచ కోత కోసి చంపివేయడం జరిగింది. లక్షల కేజీలు గో మాంసాన్ని స్టోరేజ్ చేసి వైశ్యులు, బ్రాహ్మణులు, ఆధిపత్య కులాలు అమ్ముతూ వ్యాపారం చేస్తూ పట్టుపడి డబ్బులు దన్నుకుంటుంటే ఇంతవరకు వారి పైన చర్యలు తీసుకోలేకపోవడం హేయమైన చర్య, ఇప్పటికైనా భారతదేశంలో ఉన్న ప్రజలందరూ తెలుసుకోవలసిన విషయం దళిత, గిరిజనులు, మైనార్టీలే కాదు గో మాంసాలు వాడేది, ఆధిపత్య కులాలు దళిత గిరిజనుల మైనార్టీల కంటే ఎక్కువ గో మాంసాన్ని వాడుతూ భయంకరమైన వ్యాపారాలు చేస్తున్నారు. దళిత గిరిజనులు గోమాతను దేవతగా కొలుస్తూ ఆ దేవత మనోభావాలకు కట్టుబడి ఉంటున్నాము. గోమాత మనోభావాలు కాపాడుతామని అసత్య ప్రచారాలు చేస్తున్న బ్రాహ్మణ,వైశ్యులు, ఆధిపత్య కులాలు మీద మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకోకుండా వీరిని ఖండించలేకపోతున్నారు. కాబట్టి దళితులు గిరిజనులు మైనార్టీలు ఆధిపత్య కులాలు ఏ దైవాన్ని నచ్చితే ఆ దైవాన్ని మొక్కుతారు. బలవంతంగా నచ్చన దేవుళ్లను మొక్కాలని ఊచ కోత కోస్తున్న మనువాదులు, మానవులు ఒక్కటే అని భారతదేశం నా మాతృభూమి భారతీయులందరూ నా సోదరులని ఇకమీదట తెలుసుకోవాలని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శావల సత్యానందం, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతిరాజు జై భీమ్ ఎమ్మార్పీఎస్ టౌన్ మహిళా అధ్యక్షురాలు కదిరికోట పద్మక్కజై భీమ్ ఎమ్మార్పీఎస్ టౌన్ ఇన్చార్జి కదిరికోట రాజు మాదిగలు తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పెంపకంతో ఆదాయం పెంపు

### అనంతగిరి రిజర్వాయర్ లో చేపపిల్లలను వదిలిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**రాజన్న సిరిసిల్ల.నవంబర్ ఉత్తేజిత న్యూస్**



చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారులు ఆదాయాన్ని పెంచుకోవచ్చని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఇల్లంతకుంట మండలం అనంతగిరి రిజర్వాయర్ లో మత్స్య చేపపిల్లలను ప్రభుత్వమే ఉచితంగా అందిస్తున్నదని, మత్స్య కారుల అభివృద్ధి కోసం ముఖయంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదన్నారు గుత్తేదారులకు ఇవ్వకుండా మత్స్యశాఖ అధికారులతో కలిసి ఆయన చేపపిల్లలను వదిలారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం చేపపిల్లల పెంపకాలను ప్రోత్సహిస్తున్నదని చెప్పారు ప్రభుత్వమే రిజర్వాయర్లు, చెరువుల్లో ఉచితంగానే చేపపిల్లలను వదలుతోందన్నారు. చేపల చెరువులను దళారులకు అప్పగించకుండా మత్స్యకారులే స్వయంగా చేప పిల్లల పెంపకం చేపట్టాలన్నారు. చెరువుల్లో వదిలిన చేప పిల్లలు పెరిగి పెద్ద అయిన తర్వాత మత్స్యకారులు వాటి విక్రయాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తూ తద్వారా వారి సంపాదన శక్తిని పెంచుతున్నదన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం వివిధ పథకాలను అమలు చేస్తున్నదన్నారు.చేపల వేట వృత్తిగా జీవిస్తున్న కుటుంబాల వారి సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు.

**అంగన్వాడీ భవన నిర్మాణానికి భూమి పూజ**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్ వాడీ కేంద్రాలను ఆధునీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు అందులో భాగంగానే అంగన్ వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మిస్తోందని, ఆ కోవలోనే అనంతగరి అంగన్వాడీ కేంద్రానికి నూతన భవన నిర్మాణం చేపడుతున్నట్టు ఆయన వివరించారు అలాగే రేపాక గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజ్ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నామని, అందులో భాగంగానే డ్రైనేజీల వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమాల్లో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి, ఆకుల సత్యం, వెలిచాల జ్యోతితోపాటు వివిధ శాఖల అధికారులు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలను స్మరించుకుందాం

### కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

### సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు నవంబర్ 15 శనివారం**



భూమి,భుక్తి,విముక్తి కోసం సాగిన పోరాటంలో అమరులైన వారికి సంస్మరణ సభలు నిర్వహించాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు ఎమ్మిగనూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంస్మరణ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కామ్రేడ్ బాలరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ముందు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమరవీరులను స్మరిస్తూ రెండు నిమిషాలు సభ మౌనం పాటించింది. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎం.సత్యన్న మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం కోసం మరియు నూతన ప్రజాస్వామిక వ్యవస్థ కోసం పోరాడి అసువులు బాసిన అనేక మంది అమరవీరులకు లాల్ సలాం తెలిపారు.శ్రీకాకుళం గిరిజన రైతాంగ పోరాటం, నక్సల్ బరి, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటాలు ఎంతో స్ఫూర్తిని అందించాయన్నారు.ఉమ్మడి కర్నూలు జిల్లాలో కార్మిక హక్కులు కోసం,రైతాంగానికి భూపోరాటలు నిర్వహించి తమ చివరి శ్వాసవరకు విప్లవోద్యమానికి అంకితమైన కామ్రేడ్స్ తిక్కన్న,ఉరుకుందప్ప ,గోకారి,నరసింగప్ప గారి విప్లవస్ఫూర్తిని గుర్తుచేశారు. దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో నిర్బంధాన్ని ప్రయోగిస్తూ ఉద్యమకారులను హత్య చేస్తున్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఏం చెప్తే అది కూటమి ప్రభుత్వం అనుసరిస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఈ ఐ.ఎఫ్.టి.యు నాయకులు ఏఐకేఎంఎస్ జిల్లా రాముడు,జయరాజ్, మల్లేష్,రాజు, ఎల్లప్ప,పివైఎల్ నాయకులు రాజు,మాబాష సుధీర్,వీరేంద్ర పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరుతున్న సొంత ఇంటి కల




### ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్లు పూర్తి చేసుకోవాలి

### మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

### హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల. ఉత్తేజిత ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ.ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంతో సొంత ఇంటి కల నెరవేరుతున్నదని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంట లో 40, ఓబులాపూర్ లో 24 ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి లబ్ధిదారులకు ఇండ్లు మంజూరు చేసి, ప్రొసీడింగ్స్ ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ పంపిణీ చేశారు. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ కలిసి ప్రారంభించారు. ఇంటిలో ఉష్ణోగ్రత కొన్ని డిగ్రీలు తగ్గించేందుకు, స్లాబ్ నిర్మాణ ఖర్చు తగ్గించేందుకు "ఫిల్లర్ రూఫింగ్" విధానంలో పూర్తి చేయడాన్ని చూసి అభినందించారు అనంతారం గ్రామంలో గన్నెపల్లి అనూష



అనే లబ్ధిదారు ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకోగా, నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ హాజరయ్యారు గృహ ప్రవేశం చేసి,లబ్ధిదారుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ. ప్రజా ప్రభుత్వంలో పేద ప్రజల స్వంత ఇంటి కల నెరవేరుతున్నదని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని వెల్లడించారు. నాలుగు విడతల్లో రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం ప్రభుత్వం మంజూరు చేస్తుందని వెల్లడించారు వివిధ దశల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పిలుపు ఇచ్చారు.అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు బాధ్యతలు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. తుది దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేసి, గృహ ప్రవేశానికి ఆహ్వానించాలని పేర్కొన్నారు కార్యక్రమంలో తహసిల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ శశికళ, హౌసింగ్ డీఈ ఖాజా ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక

# నంద్యాల జిల్లా రైతులంటే చిన్న చూపా

## రైతులకు రూ.7802 కోట్లు పంటల బీమా ఇప్పించాం

## వైసీపీ శ్రేణులు రైతు మద్దతురిలే నిరాహారదీక్ష దీక్ష పోస్టర్ విడుదల



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 15:**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రైతులకు అండగా ఉండి రైతన్నలను ఆదుకునేందుకు రూ 7802 కోట్లు పంటల బీమా ఇవ్వడం జరిగిందని పగిడ్యాల మండలం కన్వీనర్ పుల్యాల నాగిరెడ్డి మీడియా సమావేశంలో పేర్కొన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం వైసిపి నాయకులు

శనివారం నియోజకవర్గ ఇన్చార్జి ధారా సుధీర్ ఆదేశాల మేరకు రిలే నిరాహారదీక్ష కరపత్రాలు విడుదల చేసి సోమవారం పటేల్ సెంటర్లో రిలే నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు మీడియాతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్నఉల్లి,పొగాకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించి తడిసిన ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.కర్నూలు జిల్లాలో రైతులకు నష్టపరిహారం ఇస్తుంటే,నంద్యాల జిల్లా రైతులను మాత్రం ఏ ఒక్క అధికారి కానీ పట్టించుకోవడం లేదు,అంటే నంద్యాల జిల్లా రైతులు అంటే అంత చిన్న చూపా అని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు.

మా వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో 54.55 లక్షల రైతులకు తోడుగా నిలబడుతూ రూ.7802 కోట్లతో ఉచిత పంటల బీమా పరిహారం ఇప్పించాం. ఇప్పుడు కూటమి ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసింది అన్నారు.గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వంలో 54.55 లక్షల రైతులకు తోడుగా నిలబడుతూ రూ.7802 కోట్లతో ఉచిత పంటల బీమా పరిహారం ఇప్పించాం. ప్రతి ఎకరాకు ఈ%-%క్రాప్ చేసి, అప్పుడు ప్రభుత్వమే బీమా ప్రీమియమ్ కట్టింది. రైతులపై ఎలాంటి భారం వేయలేదు. కానీ, ఈ ప్రభుత్వంలో అన్నీ మానవ తప్పిదాలని స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం ఉల్లి క్వింటాల్కు రూ.1200కి కొంటామని చేతులెత్తేసి. హెక్టార్కు రూ.50 వేల చొప్పున పరిహారం ఇస్తామని చెప్పి, అది కూడా ఇవ్వకుండా మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నేతలు పుల్యాల నాగిరెడ్డి,రమేష్ నాయుడు,రైతు విభాగం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి చంద్రారెడ్డి,టౌన్ ప్రసిడెంట్ మన్సుర్ అహ్మద్,మాజీ మార్కెట్ యార్ చైర్మన్ తువ్వా మల్లారెడ్డి,రైతు విభాగం రాష్ట్ర సెక్రటరి రొక్కం నాగభూషణం రెడ్డి,రైతువిభాగం తాలుకా ప్రసిడెంట్ మల్లీశ్వరరెడ్డి,మైనారిటీ రాష్ట్ర సెక్రటరి జబ్బార్,మండల కన్వీనర్ లుకృష్ణారెడ్డి,లోకేశ్వరరెడ్డి, తులసిరెడ్డి,బాబు ,సర్పంచ్ నాగార్జున రెడ్డి,కాటం వెంకటరమణ,నాగ శేనారెడ్డి,మదు,తోపిక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోపూజతోముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమం





**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 15:**

నిజమైన శ్రేయస్సు అంటే మోక్షమేనని, మోహాన్ని నశింపచేసుకోవడమే మోక్షమని, వస్తుప్రీతి సుఖాన్ని అందించకపోగా దుఃఖ కారకమవుతుందని ఇస్కాన్ ధర్మ ప్రచారకులు కీర్తిరాజదాస్ స్వామి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పగిడ్యాల మండలం ప్రాతకోటలో వెలసిన శ్రీ మోక్షేశ్వర స్వామి దేవస్థానంలో ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీమద్రామాయణము, మహాభారతం, భగవద్గీత, శ్రీ వేంకటేశ్వర స్వామి అవతార విశేషాల గురించి భక్తులకు వివరించారు. అనంతరం భక్తులతో



సామూహిక కుంకుమార్చన గోమాతకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ పి. శేషమ్మ, విశ్రాంత వైద్యాధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు, నందికొట్కూరు స్కాలర్స్ పాఠశాల కరెస్పాండెంట్ కాళ్ళూరి లక్ష్మీ, ఆలయకమిటీ సభ్యులు, భజన బృందం సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ రాజకీయ అపరిపక్వత

బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఇచ్చిన తీర్పులో విపక్షం పట్ల విముఖత ప్రతిబింబించింది. అధికార కూటమికి 202 సీట్లు లభించడం అన్నది లాలూ కుటుంబంతో పాటు, రాహుల్ తీరుపై అంటే కాంగ్రెస్పై ఉన్న వ్యతిరేకత స్పష్టంగా ప్రతిబింబించింది. ప్రతిపక్ష కూటమి మహాగఠ్ బంధన్కు కేవలం 35 సీట్లు మాత్రమే లభించం ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఈ ప్రజాతీర్పును ప్రజలంతా అంగీకరించినా, రాహుల్ మాత్రం అంగీకరించడం లేదు. ఓట్ చోరీ మాయలో పడ్డ ఆయన మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. ప్రక్రియ మొత్తం తప్పుగా సాగిందన్నారు. బిహార్ ఎన్నికల వార్తలు, ఎన్నికల పరిణామాల విశ్లేషణలు, కథనాలు నివేదించడంలో మీడియా ఎప్పటికప్పుడు వివరిస్తున్నా రాహుల్ మాత్రం మాయలో న ఉంచి బయటపడడం లేదు. కులాభిమానాల ప్రాతిపదికన ప్రజలు ఓటు వేస్తారనడానికి లేదు. నితీశ్ కుమార్కు నష్టదాయకమయ్యేలా ప్రభుత్వ వ్యతిరేకత కనిపించలేదు. జన్ సురాజ్ నాయకుడు ప్రశాంత్ కిశోర్ ప్రయత్నాలు కూడా ఫలించలేదు. అయితే ఓటర్లు ఆయన్ను కొత్తగా రంగంలోకి వచ్చిన నాయకుడు గా మాత్రమే పరిగణించారు. రాహుల్గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజల విషయాలను ప్రస్తావించడంలో కరాహుల్ విఫలం అయ్యారు. ఇరవై సంవత్సరాల నితీశ్ కుమార్ ప్రభుత్వ పాలనను కూడా గుర్తు చేసుకున్నారు. అయితే అనేక రంగాలలో నితీశ్ పాలనా తీరును కూడా ప్రజలు గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో బిహారీలు ఓటు వేసిన తీరుతెన్నులకు ఎవరూ సహేతుకమైన వివరణ ఇవ్వలేకపోతున్నారు. బిహార్ ప్రజలను ఒక ప్రత్యామ్నాయ దార్శనికతతో ఉత్తేజితులను చేయడంలోను, మార్పునకై ఒక ప్రగాఢ ఆకాంక్షను వారి మనసుల్లో నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ఓటర్లను పోలింగ్ బూత్కు తీసుకువచ్చేలా కార్యకర్తలను పురిగొల్పకపోతే ప్రయోజనమేముంది. బిహార్లో భారతీయ జనతాపార్టీకి, జనతాదళ్ (యునైటెడ్) పార్టీకి అటువంటి సంస్థాగత దన్ను ఉన్నదని అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు తిరుగులేని రీతిలో రుజువు చేశాయి. ఎన్నికలు సమీపించిన తరుణంలో బిహార్లో మాత్రమే ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇకపోతే హామీలు కూడా బాగా పనిచేశాయి. రూ.10వేల నగదు బదిలీ ఓటర్లకు లంచంగా ఇవ్వడమే, సందేహం లేదు. అధికార కూటమి అనేక హామీలు ఇచ్చింది. కొత్త ప్రభుత్వం ఆ వాగ్దానాలు అన్నిటినీ నెరవేరుస్తుందా? చూడాలి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమికి మహిళలు, అత్యంత వెనుకబడిన వర్గాల ఓట్లు పెద్ద ఎత్తున పడ్డాయి. రాష్ట్రవ్యాప్తంగా చూస్తే ఈ ఎన్నికల్లో పురుషులతో (62.8) పోలిస్తే ఓటేసిన మహిళల శాతం (71.6) దాదాపు 9 శాతం ఎక్కువ. ఏవీటిలో ఎక్కువ శాతం ఎన్డీయే కూటమి అభ్యర్థులకే పడ్డాయి. ముఖ్యంగా.. ఎన్నికలకు ముందు ఆగస్టు 29న నితీశ్ సర్కారు ప్రకటించిన 'ముఖ్యమంత్రి మహిళా రోజ్గార్ యోజన'ను గేమ్ చేంజర్గా చెప్పొచ్చు. ఆ పథకం కింద.. ప్రతి కుటుంబంలో ఒక మహిళకు వ్యాపారం చేసుకోవడానికి సీడ్మనీ కింద రూ.10 వేలు చొప్పున పంపిణీ చేశారు. 1.4 కోట్ల మంది బిహారీ మహిళలకు ఈ సొమ్ము సరిగ్గా ఎన్నికలకు ముందు అందింది. అలాగే.. బాలికలకు ఉచిత విద్య, సైకిళ్లు, యూనిఫారాల వంటి పథకాలు, వితంతు పింఛన్ల పెంపు వంటి పథకాలతో మహిళల ఓట్లు పెద్ద ఎత్తున ఎన్డీయేకిపడ్డాయి. ముస్లింలు, యాదవుల(ఎంవై) ఓట్లపై కాంగ్రెస్, ఆర్జేడీ కూటమి గట్టిగా నమ్మకం పెట్టుకుంటే.. వారికి దీటుగా ఎన్డీయే కూటమి మహిళలు-ఈబీసీలు మంత్రాన్ని పఠించింది. బీజేపీ ఒకవైపు సంప్రదాయ అగ్రకులాలవారి ఓట్లపై దృష్టి సారించగా.. జేడీయూ కుర్మీలు, ఈబీసీల ఓట్లపై దృష్టి సారించిందిమరోవైపు.. కూటమిలోని లోక్జనశక్తి, రాష్ట్రీయ లోక్ మోర్చా, హిందుస్థానీ అవామ్ మోర్చా పార్టీలు దళితులు, వెనుకబడిన వర్గాల ఓట్లను రాబట్టడంలో కీలకపాత్ర పోషించాయి. సీమాంచల్ ప్రాంతంలో ముస్లింల ఓట్లు అత్యధికంగా మజ్లిస్ పార్టీకే పడ్డాయి. ముస్లిం ఓట్లలో చీలిక.. మహాగఠ్బంధన్ కు బలమైన పట్టున్న ప్రాంతాల్లో కూడా ఓటమికి కారణమైంది. ఆర్జేడీకి కోర్ ఓట్ బ్యాంకు అయిన యాదవుల ఓట్లు సైతం ఈసారి చీలి.. కొందరు ఎన్డీయేవైపు మొగ్గుచూపినట్టు సమాచారం.

తొలగని జంగిల్రాజ్ భయం: బిహార్ ఓటర్లలో చాలామందికి.. ఒకప్పటి జంగిల్ రాజ్ భయం ఇంకా తొలగిపోలేదు. బిహారీలనగానే ఇతరప్రాంతాల్లో ఒకప్పుడు చిన్నచూపు చూసే పరిస్థితి ఉండేదని.. నితీశ్ పాలనతో ఆ మరక పోయి, బిహార్ను గౌరవంగా చూస్తున్నారనే భావన చాలా మంది బిహారీల్లో ఉంది. ఎప్పటిలాగానే ఈసారి కూడా బిహార్లో మోదీ మ్యాజిక్ కొనసాగింది. ఆయన సభలు, సంక్షేమ పథకాలు.. తటస్థంగా ఉన్న ఓటర్లను ఎన్డీయే వైపు సంఘటితం చేయడంలో కీలకపాత్ర పోషించాయి

. బిహార్ ఎన్నికల

ప్రచారంలో భాగంగా ఆయన 13 బహిరంగ సభల్లో పాల్గొన్నారు. పట్నాలో భారీ రోడ్షో నిర్వహించారు. చొరబాటుదారులకు ఆర్జేడీ-కారగ్రెస్ మద్దతు ఉందని.. ఆ పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ప్రజాధనాన్ని దోచుకుతిన్నాయని, ఆటవిక పాలన కొనసాగించాయని పదేపదే గుర్తుచేశారు. రాష్ట్రంలోని పెద్దలందరూ ఆర్జేడీ పాలనలో సాగిన అరాచకాల గురించి ఈ తరం యువతకు తెలపాలని పిలుపునిచ్చారు. దీనిపై విస్తృతంగా జరిగిన చర్చ ఓటర్లపై బాగా ప్రభావం చూపింది. ఇవన్నీ విశ్లేషించని రాహుల్ తనదైన ర ఈతిలో విమర్శలు చేయడం ఆయన రాజకీయ అపరిపక్వతను సూచించింది.

## ఎమ్మిగనూరులో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించిన 25వ వార్డు ఇంచార్జ్ గంగులపాడు శ్రీనివాస్ రెడ్డి మరియు కపట్రాల సలీం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు, నవంబర్ 15: శనివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారి, మాజీ ఎమ్మెల్యే మరియు పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు శ్రీ కె. చెన్నకేశవరెడ్డి గారి, రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని 25వ వార్డులో 25వ వార్డు ఇంచార్జ్ గంగులపాడు శ్రీనివాస్ రెడ్డి మరియు కపట్రాల సలీం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.బిఈ సందర్భంగా 25వ వార్డు ఇంచార్జ్ గంగులపాడు శ్రీనివాస్ రెడ్డి మరియు కపట్రాల గౌస్ మాట్లాడుతూ "వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి లక్ష్యం పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి ఉచిత వైద్య విద్య, ఉచిత వైద్యం అందించాలనే ఆలోచనతో ఆయన ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి తీసుకువచ్చారు. వీటిలో ఐదు ఇప్పటికే ప్రారంభమై ప్రజలకు సేవలందిస్తున్నాయి.

## ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

**బేతంచేర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**



బేతంచేర్ల పట్టణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పర్సనల్ అండ్ కమ్యూనిటీ హైజిన్ థీమ్ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సమాజ పరిశుభ్రత ప్రాముఖ్యతపై అవగాహన కల్పించేలా వివిధ కార్యక్రమాలు చేపట్టారు.ప్రజా భాగస్వామ్యంతో పరిశుభ్రమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బషీర్ నిషా బేగం, నగర పంచాయతీ కమిషనర్ హరి ప్రసాద్,ఎంపీడీవో ఫజల్ రహిమాన్,తాసిల్దార్ నాగమణి,డాక్టర్స్ తస్లీమా,ప్రియాంక,శబరిస్, వెంకటేశ్వర్లు,మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి,టిడిపి నాయకులు భీమేశ్వర్ రెడ్డి,అంబాపురం సర్పంచ్ శ్రీనివాసులు యాదవ్,తదితరులు పాల్గొన్నారు

## వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రతపై అవగాహన

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ నవంబర్ 15**




ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు గ్రామ పరిశుభ్రత పై దృష్టి సారించాలని సి.బెళగల్ ఎంపీడీఓ రాణెమ్మ అన్నారు. శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా సి.బెళగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు సమాజ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతలో రోజుకు రెండుసార్లు దంతాలను శుభ్రం చేసుకోవాలని, రోజు స్నానం చేయాలని, వారానికి ఒకసారి గోళ్ళ ను కత్తిరించుకోవాలని, నీటిని ఎక్కువ తాగాలని, మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, రోజు తప్పనిసరిగా వ్యాయామాలు చేయాలని, పండ్లు కూరగాయలు తినాలని తెలిపారు. అలాగే సమాజ పరిశుభ్రతలో గ్రామంలో బహిరంగ ప్రదేశాలలో మల విసర్జన, మూత్ర విసర్జన చేయరాదని తెలిపారు. మీ ఇల్లు, పాఠశాల, పని ప్రదేశంలో మరియు ఇతర పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకి అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని వంట ఏజెన్సీలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్యామలమ్మ, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంపిటిసి ఈరన్న గౌడ్, భీమన్న, చికెన్ ఈరన్న, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ బైరెడ్డి శబరమ్మ చొరవతో జమ్మి చెట్టు వద్ద బోరు ఏర్పాటు

: భక్తులు, ప్రయాణికులు, సౌకర్యాల కోసం



**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు నవంబర్ 15:**

నంద్యాల ఎంపీ ఎంపీ బైరెడ్డి శబరి చొరవతో నందికొట్కూరు పట్టణంలోని జమ్మి చెట్టు వద్ద రైతులు మరియు , కేజీ రోడ్డు వెళ్లే ప్రయాణికుల దప్పిక తీర్చేందుకు పవర్ బోర్ ఏర్పాటు చేస్తానని గతంలో ఎంపీ బైరెడ్డి శబరి హామీ మేరకు శనివారం రూ 2.70 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయడంలో భాగంగా మున్సిపాలిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి చేతులు మీదగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ కు పట్టణ ఉత్సవ సమితి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిటెక్ రాజు, శ్రీధర్ వెంకటేష్, శేఖర్ , భాను ప్రకాష్ , నాగ్ రాజు, రేవంత్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జయభేరి

**భారీ మెజార్టీతో నవీన్ యాదవ్ గెలుపు**

**రెండోస్థానంలో నిలిచిన మాగంటి సునీత**

**డిపాజిట్ కోల్పోయిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి**



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించింది. ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ జయకేతనం ఎగురవేశారు. తన సమీప ప్రత్యర్థి, బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై 24,729 ఓట్లకుపైగా మెజార్టీతో ఆయన గెలుపొందారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే ఇది అత్యధిక మెజార్టీ కావడం గమనార్హం. ఇకపోతే ఈ స్థానంలో పోటీచేసిన బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. ఓట్ల లెక్కింపు మొదలైన దగ్గరి నుంచే నుంచే నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రౌండ్ రౌండ్‌కూ అది మరింత పెరిగింది. ఏ ఒక్క రౌండ్‌లోనూ బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత ఆధిక్యం దక్కించుకోలేకపోయారు. పదిరౌండ్లలోనూ ఆధిక్యం నిలుపుకోవడం విశేషం. ఈ విజయంతో నవీన్ యాదవ్ నయా రికార్డ్ సృష్టించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ చరిత్రలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొందిన వ్యక్తిగా ఘనత సాధించారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలో ఇప్పటివరకు అత్యధిక మెజార్టీ పీజేఆర్ కుమారుడు విష్ణు పేరిట(2009లో 21,741) ఉండేది. ఇక, దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ 2014లో 9,242, 2018లో 16,004, 2023లో 16,337 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తాజాగా జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,658 వేల ఓట్ల మెజార్టీతో విజయం సాధించి నియోజకవర్గ చరిత్రలో అత్యధిక మెజార్టీ సాధించిన వ్యక్తిగా రికార్డ్ క్రియేట్ చేశాడు. దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికను రాష్ట్రంలో ప్రధాన పార్టీలైనా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. కాంగ్రెస్ తరుపున స్థానికుడు నవీన్ యాదవ్ బరిలోకి దిగగా.. బీఆర్ఎస్ గోపీనాథ్ సతీమణి సునీతకు టికెట్ కేటాయించింది. బీజేపీ నుంచి లంకల దీపక్ రెడ్డి పోటీ చేశారు. హోరాహోరీగా సాగిన ఈ పోరులో చివరకు అధికార కాంగ్రెస్ పార్టీ విజయం

సాధించింది. కంటోన్మెంట్ మాదిరిగానే జూబ్లీహిల్స్‌ను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకుంది. ఈ గెలుపు రేవంత్‌రెడ్డి సర్కార్‌కు, కాంగ్రెస్ శ్రేణులకు ఎంతో ఉత్సాహానిచ్చింది. నవీన్ యాదవ్ విజయాన్ని ఈసీ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. భారత రాష్ట్ర సమితి, భాజపా అభ్యర్థులకు 2023 ఎన్నికల కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. భాజపాకు డిపాజిట్ గల్లంతైంది. వ్యూహాత్మకంగా వ్యవహరించిన సీఎం రేవంత్ కాంగ్రెస్ విజయంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అభ్యర్థి ఎంపిక నుంచి ప్రచారం వరకు దగ్గరుండి పర్యవేక్షించారు. మైనార్టీల్లో మరింత పట్టుకోసం పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెట్టారు

. డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు అప్పగించి సమన్వయం చేశారు. క్షేత్రస్థాయిలో నేతలు, కార్యకర్తలతో సమావేశాలు ఏర్పాటు చేసి శ్రేణుల్లో జోష్ నింపారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లేలా సీఎం చర్యలు చేపట్టారు. ఇకపోతే నవీన్ యాదవ్ 2009లో యూసుఫ్‌గూడ డివిజన్ ఎంఐఎం పార్టీ నుంచి కార్పొరేటర్‌గా నిలిచి తెదేపా అభ్యర్థి మురళీగౌడ్ చేతిలో ఓటమిపాలయ్యారు. 2014లో ఎంఐఎం తరఫున జూబ్లీహిల్స్ నియోజకవర్గం పోటీ చేసి 41,656 ఓట్లు(25.19శాతం ) సాధించి రెండో స్థానంలో నిలిచారు. 2015లో ఎంఐఎం అభ్యర్థిగా రహ్మత్‌నగర్ డివిజన్ నుంచి కార్పొరేటర్ పోటీచేసి ఓడిపోయారు. 2018లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 18,817 ఓట్లు సాధించారు. 2023 నవంబరు 15న అప్పటి పీసీసీ అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి సమక్షంలో నవీన్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ఫలించిన సిఎం రేవంత్ వ్యూహం

**జూబ్లీహిల్స్ గెలుపుతో కాంగ్రెస్‌లో ఉత్సాహం**

**వరుసగా రెండుసీట్లు గెలుచుకున్న ఘనత**

**కంటోన్మెంట్, జూబ్లీహిల్స్‌తో నగరంలో ఖాతా**

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహం ఫలించింది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దిశగా వేసిన ప్రణాళికలు ఫలించాయి. అయితే ఈ ఎన్నికలకు సంబంధించి చివరి వారం వరకు కాంగ్రెస్ నేతల్లో నమ్మకం కనిపించని పరిస్థితి. ఈ క్రమంలో రంగంలోకి దిగిన ముఖ్యమంత్రి రేవంత్ చివరి వరకు సూచనలు చేస్తూ ఏం చేయాలో దిశానిర్దేశం చేయడంతో పాటు.. స్వయంగా ప్రచారం చేయడం హస్తం నేతల్లో జోష్‌ను నింపింది. పోల్ మేనేజ్‌మెంట్‌పై బూత్ ఏజెంట్లకు, బూత్ ఇంచార్జీలకు సీఎం సందేశం ఇచ్చారు. అధికారం చేపట్టిన తరవాత సిఎం రేవంత్‌కు ఇది రెండో విజయమని చెప్పాలి. తొలుత కంటోన్మెంట్ దక్కించుకున్న కాంగ్రెస్ ఇప్పుడు జూబ్లీహిల్స్ కైవసం చేసుకుంది. దీంతో జంటనగరాల్లో కాంగ్రెస్ ఖాతాలో రెండు సీట్లు పడ్డాయి. ప్రధానంగా మంత్రులు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించి పోల్‌మేనేజ్‌మెంట్‌లో టాప్ లేపారు. మొత్తానికి తనపై ఇన్ని రోజులుగా వస్తున్న విమర్శలకు రేవంత్ గెలుపుతో సమాధానం చెప్పారు. జూబ్లీహిల్స్ గెలుపుతో ముఖ్యమంత్రి మరింత సమర్థ నేతగా నిలవనున్నారు. ఇకపై సీఎం రేవంత్ గేరు మార్చి స్పీడ్ పెంచనున్నారు. మరోవైపు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల కౌంటింగ్ పక్రియలో మొదట పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ ఆధిక్యం కనపబరచగా.. ఆ తరువాత ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మెజార్టీతో దూసుకెళ్లారు. రౌండ్ రౌండ్‌కు కాంగ్రెస్ లీడ్ పెరుగుతూ వస్తోంది. మొదటి రౌండ్ - 47, రౌండవ రౌండ్‌లో 2995, మూడవ రౌండ్‌లో 2843, నాల్గవ రౌండ్‌లో 3547 ఓట్లు ఇలా ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యంలో ఉన్నారు. చివరకు ఏడో రౌండ్ ముగిసిన తర్వాత 19 వేలకు ఓట్లకు పైగా స్పష్టమైన ఆధిక్యంతో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉంది. ఇక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు దాదాపు ఖాయమవడంతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. టపాసులు పేలుస్తూ, డ్యాన్స్ చేస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ క్లబ్ నుంచి ఉప ఎన్నికల ఫలితాలను మంత్రులు పొన్నం ప్రభాకర్,వివేక్ వెంకట్ స్వామి, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు,కార్పొరేషన్ చైర్మన్‌లు, ఇతర ముఖ్య నేతలు సమీక్షించారు. ఒక్కో రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీ వస్తుండడంతో మంత్రులు , ఎమ్మెల్యేలు సంతోషం వ్యక్తం చేసారు. అయితే.. ఈ ఎన్నికకు సంబంధించి మంత్రులకు పలు డివిజన్ బాధ్యతలను సిఎం రేవంత్ అప్పగించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రహమత్ నగర్‌లో పూర్తి మెజార్టీ తెచ్చిపెట్టారు. రహమత్ నగర్ లో పొంగులేటి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్‌లో చేర్చుకుని గ్రౌండ్ ఖాళీ చేశారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరిలకు వెంగల్‌రావు నగగర్ బాధ్యతలు అప్పగించారు. ఇందులోనూ కాంగ్రెస్‌కి అత్యధిక ఓట్లు సాధించాయి. కమ్మ సామాజిక వర్గం ఏకతాటి మీదకు తేవడంలో తుమ్మల కీలక పాత్ర పోషించారు. షేక్‌పేటలో మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి అంతంత పెర్ఫార్మెన్స్ చూపించారు. మంత్రి దామోదర రాజనర్సింహా ఎర్రగడ్డలో మెజార్టీ చూపారు. యూసఫ్‌గూడలో మంత్రి ఉత్తమ్‌కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ లీడ్ చేశారు.

# బీహార్ ఫలితాలు మోడీ పనితీరుకు నిదర్శనం

**కూటమి నేతల సమిష్టి విజయం సాధించాయి**

**బిజెపి మాజీ ఎంపి జివిఎల్ నరసింహారావు**

న్యూఢిల్లీ:బిహార్ ఎన్నికల ఫలితాలపై బీజేపీ మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు కీలక వ్యాఖ్యలు చేశారు. బిహార్‌లో బీజేపీ, జేడీయూ కలిసి 202 స్థానాల్లో పోటీ చేసిందని వివరించారు. బిహార్ ఎన్నికల ఫలితాల్లో భారీ విజయం దక్కడం కూటమి నేతల పనితీరుకు నిదర్శనమని ఉద్ఘాటించారు. బిహార్ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఉందని నొక్కిచెప్పారు. శుక్రవార ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలనకు నిదర్శనంగా బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏకు ప్రజలు ఓటేశారని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్ కేవలం నినాదం కాదని చెప్పుకొచ్చారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉందని పేర్కొన్నారు. ప్రతి రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఉండాలనే విధంగా బిహార్ ప్రజలు ఓటేశారని చెప్పుకొచ్చారు. బిహార్ ఎన్నికలు కులాల సమీకరణ కాదని స్పష్టం

చేశారు. తెలుగు రాష్టాల్లో కూడా కులాల సమీకరణ ఉందని వివరించారు.బిహార్ ఎన్నికల్లో సామాజిక సమీకరణాలు పనిచేస్తాయని, ఈ విజయం అభివృద్ధికి దక్కిన పట్టమని ఉద్ఘాటించారు. ఇది అద్భుతమైన విజయమని నొక్కిచెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, సీఎం నితీష్ కుమార్ చేసిన ప్రచారం, అభివృద్ధికి ప్రజలు ఓటు వేశారని చెప్పుకొచ్చారు జీవీఎల్ నరసింహారావు. 2000 సంవత్సరంలో ఆర్‌జేడీకి మెజార్టీ సీట్లు వచ్చాయని గుర్తుచేశారు. ఆ ఎన్నికల్లో పురుషులు ఆర్‌జేడీకి అధికంగా ఓట్లు వేశారని.. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో మహిళలు బీజేపీకి అధికంగా ఓటు వేశారని తెలిపారు. మహిళా శక్తి అనేది అభివృద్ధికి, మంచి పాలనకు ఓటు వేశారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీ పేరుతో రాహుల్ గాంధీ చేసిన డ్రామా ప్రజల చెవుల్లో పడలేదని విమర్శించారు. ఓట్ల చోరీని ఎవరూ పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్ ఒక స్థానిక ఎన్నిక అని చెప్పుకొచ్చారు. అధికారంలో ఏ పార్టీ ఉంటుందో ఆ పార్టీకి పరిస్థితులు అనుకూలిస్తాయనేది ఒక ఆనవాయితీగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ గెలిచిన రాబోయే ఎన్నికల్లో ఘోర ఓటమి తప్పదని హెచ్చరించారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారం దిశగా అడుగులు వేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బిహార్‌లో కాంగ్రెస్ కిందికి దిగజారిపోయిందని జీవీఎల్ నరసింహారావు విమర్శలు చేశారు.

# బీహార్ ఫలితాలతో కాంగ్రెస్ ఖేల్ ఖతం

**వరుస పరాజయాలు మూకట్టుకున్న పార్టీ**

**బీహార్‌లో ఓట్ చోరీ పేరుతో నానాయాగీ చేసిన రాహుల్**

**ఫలితాల వెల్లడితో రాహుల్ ..ఎకడ అంటూ నెటిజన్ల ప్రశ్న**



న్యూఢిల్లీ: బీహార్ ఫలితాలు చూశాక...దేశంలో కాంగ్రెస్ పార్టీ పని కంచికే అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ఇటీవలే జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ వరుస పరాజయాలు మూటగట్టుకున్న విషయం తెలిసిందే. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైంది. ఇప్పుడు మరో రాష్ట్రం బీహార్‌లోనూ హస్తం పార్టీకి అదే పరిస్థితి ఎదురైంది. అక్కడ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. భారీగా ఓట్ల చోరీ జరిగిందంటూ రాహుల్ ఆరోపిస్తూ వచ్చిన రాహుల్ బిజెపిని దోషిగా నిలబెట్టాలని చూశారు. బిజెపి దొంగోట్లతో గెలిచిందని ఆరోపించారు. నిజంగానే ఇది ఓ రకంగా ఓటర్లను అవామనించిట్లుగానే భావించాలి. ఇది కూడా బీహార్‌లో బలంగా పనిచేసిందని చెప్పుకోవచ్చు. ఇందులో భాగంగానే బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ఎస్ఐఆర్ను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. దీంతో ఆర్జేడీతో కలిసి పోటీ చేసిన కాంగ్రెస్‌కు ఓటమి తప్పలేదు. కాంగ్రెస్, ఆర్జేడీతో కూడిన ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమికి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. అక్కడ ఎన్డీయే కూటమి అంచనాలకు మించి దూసుకెళ్లింది. ఇప్పటికే ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 122 స్థానాలను దాటి 190 స్థానాల్లో ముందంజలో ఉంది. ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కేవలం 48 స్థానాలకే పరిమితమైంది.ఈ నేపథ్యంలో రాహుల్‌ను లక్ష్యంగా చేసుకొని నెటిజన్లు సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్‌కు ఎక్కుపెట్టారు. 'రాహుల్ గాంధీ ఎక్కడ..?' అంటూ ప్రశ్నిస్తున్నారు. 'ఓట్ చోరీ అంటూ తిరిగిన రాహుల్.. ఇప్పుడు ఎక్కడా కనిపించట్లేదు' అంటూ కామెంట్లు పెడుతున్నారు. 'రాహుల్ ఎక్కడికి వెళ్లారు.. తేజస్వీని పూర్తిగా ముంచేసి సెలవుపై వెళ్లినట్లున్నారు. బీహార్ సీఎం మళ్లీ నితీశే' అంటూ రాహుల్‌ని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఈ పోస్టులు వైరల్ అవుతున్నాయి. తాజా ఫలితాల ప్రకారం బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదామని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణ ను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శిస్తోంది. ఈ ఎన్నికల్లో విజయం తమదే అంటూ చెప్పుకుంటున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేకపోవడం గమనార్హం. 47 స్థానాల్లో మాత్రమే ముందంజలో కొనసాగుతోంది. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం.

ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్ కూటమి నుంచి సీఎం అభ్యర్థిగా ఉన్న తేజస్వీ యాదవ్ కూడా తాజా ఫలితాల్లో వెనుకంజలో ఉండటం ఆ పార్టీకి గట్టి షాకే అని చెప్పాలి. ఈ ఎన్నికల్లో తేజస్వీ నేతృత్వంలోని ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ 61 స్థానాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంది.

# భారీగా పెరుగుతూ.. స్వల్పంగా తగ్గిన బంగారం




హైదరాబాద్:దీపావళి అనంతరం బంగారం, వెండి ధరలకు రెక్కొలొచ్చాయి. వరుసగా పెరుగుతూ లక్షా 35 వేలకు చేరువైంది. ఆపై వరుసగా గోల్డ్ రేట్స్ వరసగా తగ్గాయి. ఇటీవలి రోజుల్లో హెచ్చుతగ్గులు జరుగుతున్నాయి. నిన్న భారీగా పెరిగిన పుత్తడి ధరలు.. ఈరోజు కాస్త ఊరటనిచ్చాయి. బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 1 గ్రాము బంగారం ధర రూ.80 తగ్గి.. రూ.12,785 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారెట్ల 1 గ్రాము ధర రూ.70 తగ్గి.. 11,720గా కొనసాగుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల పుత్తడి ధర రూ.1,27,850గా.. 22 క్యారెట్ల ధర రూ.1,17,200గా ఉంది. నిన్నటితో పోల్చుకుంటే 24 క్యారెట్లపై రూ.800.. 22 క్యారెట్లపై రూ.700 తగ్గింది. హైదరాబాద్ మార్కెట్‌లో స్వచ్ఛమైన 24 క్యారెట్ల స్వచ్ఛమైన 10 గ్రాముల ధర రూ.1,27,850 వద్ద ట్రేడ్ అవుతోంది. 22 క్యారట్ల 10 గ్రాముల ధర రూ.1,17,200గా పలుకుతోంది. విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి. మరోవైపు వెండి ధరలు మాత్రం వరుసగా ఐదవ రోజు పెరిగాయి. కిలో వెండిపై నిన్న ఏకంగా 11 వేలు పెరగగా.. నేడు స్వల్పంగా రూ.100 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో ఈరోజు కిలో వెండి ధర రూ.1,73,100గా ట్రేడ్ అవుతోంది.

# బీహార్ ఫలితాలు రాహుల్‌కు గట్టి గుణపాఠం!

బీహార్ ఎన్నికల ఫలితాలు మొత్తం కేవలం మోడీ, అమిత్ షాల వ్యూహంలోనే నడిచాయి. వారిద్దరే ప్రధాన ప్రచారకులుగా ముందుండి నడిచారు. నితీశ్ కుమార్‌ను ముందు నిలబెట్టి యుద్ధం చేసింది ఈ ఇద్దరే అని చెప్పడంలో సందేహం లేదు. నిజానికి బిజెపికి పూర్తి మెజార్టీ వచ్చే అవకాశం ఉన్నా, నితీశ్‌ను వదులు కోరాదన్న నిర్ణయంతో ముందుకు సాగిన తీరు చూస్తే..బిజెపి వ్యూహం అర్థం చేసుకోవచ్చు. అన్నింటికి మించి సర్ తో లాపతా లేని ఓటర్లను తొలగించాలన్న కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం కూడా బిజెపిదే. బీహార్‌లో చొరబాటుదారులు ఓటర్లుగా మారి శాసించే స్థాయికి వచ్చారు. ఇది బెంగాల్, బీహార్‌ల్లోనే ఎక్కువ శాతంగా ఉంది. దీనిని బిజెపి బాగా అధ్యయనం చేసింది. ఇలా దేశంలో తిష్టవేసిన చొరబాటుదారులు బీహార్‌లో, బెంగాల్లో ఉండకుండా చేసేందుకు పక్కా ప్రణాళిక రచించి సాహసోపేతంగా ఓటర్ల తొలగింపు ప్రక్రియను చేపట్టారు. నిజానికి రాహుల్ దీనిని స్వాగతించి ఉంటే ఆయన ప్రతిష్ట పెరిగేది. కానీ అలా చేయకపోవడం వల్ల ఆయన పట్ల ప్రజల్లో కూడా వ్యతిరేకత వచ్చింది. ఓట్ల తొలగింపు వ్యవహారాన్ని ఓట్ చోరీ పేరుతో రాహుల్ చేసిన యాగీ అంతాఇంతా కాదు. పక్క ఇంట్లో దొంగ ఓట్లు ఉన్నాయని తెలిసినా ఏమీ చేయలేని ప్రజలు ఎన్నికల సంఘం వాటిని తొలగిస్తే స్వాగతించారు. అలాగే వాటి తొలగింపును వ్యతిరేకించిన రాహుల్‌ను తిరస్కరించారు. చోరీ ఓట్ల గురించి సుప్రీంలో కేసు వేశారు. తొలగించిన వారిలో ఒక్కరు కూడా తమ ఓటు పోయిందని అఫిడవిట్ దాఖలు చేసినా సమీక్షిస్తామని సుప్రీం తెలిపింది. అలా ఓట్లు పోయినవారితో అఫిడవిట్ వేయాలని రాహుల్‌కు సుప్రీంకోర్టు సూచించినా..ఆ పని చేయలేకపోయారు. ఎందుకంటే తొలగించిన ఓట్లలో ఉన్నవారంతా చనిపోయినవారు, లేదా బీహార్ వదిలి వెళ్లిన వారు లేదా దొంగతనంగా ఓటర్లుగా చేరిన వారని తేలిపోయింది. అందుకే రాహుల్ ఓట్ చోరీ ప్రచారం ఫలించలేదు.

రాహుల్‌తో ఘట్‌బంధన్ పెట్టుకున్న తేజస్వీ యాదవ్ కూడా నిండా మునిగారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్‌ది ధృతరాష్ట్ర కౌగిలి. దానిలో ఎవరు కూడా ఇమడలేదు. వంశపారంపర్య పార్టీగా అనేక సార్లు అధికారం వెలగబెట్టింది. తమ పాలనలో జరిగిన అక్రమాలు, అవకతవకలపై మాట్లాడకుండా బిజెపిని ఎండగడుతూ పోవడం కూడా కాంగ్రెస్‌కు, దాని వెంట ఉన్న పార్టీలను దెబ్బ కొట్టింది. బాగా లోతుగా విశ్లేషిస్తే...ఆపరేషన్ సిందూర్, సర్జికల్ స్ట్రయిక్స్, ఓటర్ల సవరణ వంటి కీలక అంశాలన్నింటినీ ఏదో రకంగా కాంగ్రెస్ వ్యతిరేకంచడమో లేదా తిరస్కరించడమో జరిగింది. బీహార్ రెండోదశ ఎన్నికలకు ముందు ఢిల్లీ ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపైనా కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఇది నిఘా వైఫల్యం అని విమర్శించింది. నిజానికి అంతకుముందే భారీ ఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. దీనిని ప్రస్తుతించలేకపోయారు. ఎవరు అధికారంలో ఉన్నా నిఘా అన్నది కొనసాగుతుంది. కానీ ఇవేవీ తెలియ కుండా బురదజలలే రాజకీయాలను రాహుల్ ముందుకు తీసుకుని వచ్చారు. ఇదికూడా ప్రజల ఆగ్రహానికి కారణమయ్యింది. అందుకే బీహార్‌లో ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్‌కు ఘోర పరాభవం ఎదురైంది. అధికార జేడీ(యూ), బీజేపీ పార్టీలతో కూడిన ఎన్డీఏ కూటమిని దించి ఈసారి ఎలాగైనా అధికారం చేపడదా మని కలలు కన్న కాంగ్రెస్, ఆర్జేడీకి బీహార్ ఓటర్లు గట్టి షాకిచ్చారనే చెప్పాలి. ఎంతగా అంటే మళ్లీ మాట్లాడ కుండా కోలుకోలేని షాక్ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పేల్చిన హైడ్రోజన్ బాంబు బీహార్‌లో పనిచేయలేదు. బీహార్‌లో సమగ్ర ఓటర్ల జాబితాల సవరణను వ్యతిరేకిస్తూ జరిపిన 'ఓట్ అధికార్ యాత్ర' పెద్దగా ప్రభావం చూపలేదు. బీహారీలు మళ్లీ ఎన్డీయేకే జై కొట్టారు. ఎన్‌డిఎ కూటమి ఆధిక్యంలో మ్యాజిక్ ఫిగర్ 122ను దాటి 191 స్థానాల్లో జోరు ప్రదర్శించడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఈ ఎన్నికల్లో తమదే

విజయం అంటూ చెప్పుకున్న ప్రతిపక్ష మహాగఠ్‌బంధన్.. ఫలితాల్లో హాఫ్ సెంచరీని కూడా చేరుకోలేక పోవడం గమనార్హం. 2020 ఎన్నికల్లో ప్రతిపక్షపార్టీ ఏకంగా 114 స్థానాల్లో గెలుపొందింది. ఈ ఎన్నికల్లో అందులో సగం స్థానాలను కూడా దక్కించుకోలేక పోవడం గమనార్హం. ఇవన్నీ కూడా కాంగ్రెస్, రాహుల్ అనుసరించిన జాతి వ్యతిరేక చర్యలుగా ప్రజలు భావించారు. దేశంలో కొత్తనీరు వస్తోంది. వారంతా దేశం ఏ దిశగా పయనిస్తుందో చూస్తున్నారు. ప్రపంచ దేశాలతో పోల్చి చూస్తున్నారు. ఈ సమయంలో మోడీతో రాహుల్‌ను పోల్చుకున్నప్పుడు వారు తప్పకుండా మోడీవైపు ఉన్నారు. అలాగే లాలూ పరిపాలనా కాలాన్ని, నితీశ్ వ్యవహార శైలిని కూడా గమనిస్తూ వచ్చారు. బీహార్‌లో గత రెండు దశాబ్దాలుగా నితీశ్ కుమార్ ఏకఛత్రాధిపత్యం సాగిస్తున్నారు. ఏ కూటమి అధికారంలోకి వచ్చినా ముఖ్యమంత్రి స్థానంలో మాత్రం నితీశ్ కొనసాగుతున్నారు. 2014-2015లో ఒక ఏడాది మినహా గత 20 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి కుర్చీ నుంచి నితీశ్ తప్పుకోవడం లేదు. ఎన్నికల్లో ఏ పార్టీకి ఎక్కువ స్థానాలు వచ్చినా, ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినా నితీశ్ మాత్రం సీఎంగానే కొనసాగుతున్నారు. అయితే ఈసారి నితీశ్ పార్టీ గెలుపు కష్టమని చాలా మంది అంచనా వేశారు. వయస్సు అయిపోయిందన్నారు.. ఈసారి కష్టం అన్నారు. అయినా నితీశ్ మాత్రం ఎన్‌డిఎ ఛత్రం కింద అయితినే విజయం సాధ్యమని నమ్ముకున్నారు. ఎన్నో కలుమత రాజీకాలతో నిండిన బీహార్ రాజకీయాల్లో

నితీశ్ తిరుగులేని నేతగా నిలిచారు. సాధారణ కుర్మీ కుటుంబంలో జన్మించిన నితీశ్, చిన్నప్పుడు రాజకీయాలకు చాలా దూరంగా ఉన్నారు. అయితే 1970ల చివర్లో జేపీ ఉద్యమంతో ప్రజా జీవనంలోకి అడుగుపెట్టిన నితీశ్ రాజకీయ ప్రయాణం ఓ విజయగాథగా మారింది. నితీశ్ ఎదుగుదల ఒక్కరోజులో జరగలేదు. నిశ్శబ్దం, పట్టుదల, కష్టపడి పనిచేయడం.. ఇవే ఆయన్ని ముందుకు నడిపించాయి. పాత వారిని వదులుకోవడం, కొత్త కూటములు కట్టడం, మళ్లీ పాత వాటిలోకి తిరిగి పోవడం.. నితీశ్ నిర్ణయాలు ఎప్పుడూ ధైర్యంగా, ఊహించని విధంగా సాగాయి.



# బిఆర్ఎస్ బుల్డోజర్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

**అభివృద్ధి కోసమే జనం కాంగ్రెస్‌ను గెలిపించారు మంత్రి సీతక్క వ్యాఖ్య**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ గెలుపుతో ఆ పార్టీ నేతలు సంబరాలు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఎవరేమి చేశారో జూబ్లీహిల్స్ ప్రజలకు తెలుసన్నారు. 10 ఏళ్లు ఏమి చేయలేని బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసినా కూడా ప్రజలు విశ్వసించ లేదని అన్నారు. కాంగ్రెస్ అభివృద్ధి పనులే గెలుపునకు కారణమన్నారు. మంత్రివర్గం, కార్యకర్తలు ప్రజలతో ఉన్నారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి పక్కా లోకల్ బీసీ బిడ్డ అని.. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అని పేర్కొన్నారు. బీఆర్ఎస్ సెంటిమెంట్‌ను రగిలించినా కూడా ప్రజలు విశ్వసించలేదని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి, పిల్లలను ముందు పెట్టినా కూడా ప్రజలు విశ్వసించలేదన్నారు. గతంలో పీజేఆర్ చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని చెప్పుకొచ్చారు. కేటీఆర్ బుల్డోజింగ్ అని ప్రచారం చేసినా ప్రజలు నమ్మలేదన్నారు. తాము ఎవరిని బుల్డోజ్ చేయలేదని స్పష్టం చేశారు. నగరం మునిగిపోకుండా ఉండేందుకు ప్రజల ప్రయోజనాల దృష్టిలో హైడ్రాను ఏర్పాటు చేశామని వెల్లడించారు. నవీన్ యాదవ్‌కు ప్రజలు అవకాశం ఇచ్చారని తెలిపారు. హైదరాబాద్‌లో బీఆర్ఎస్ అభివృద్ధి చేయలేదని విమర్శించారు. డ్రగ్స్ క్లబ్స్ పబ్స్‌ను కేటీఆర్ తెచ్చారని ఆరోపించారు. వాటికి ముగింపు పలకాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారని అన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని తెలిపారు. తాము చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపించాయని అన్నారు. సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తమ గెలుపు మంత్రాలుగా పనిచేశాయన్నారు. సీఎం, కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుకు ఈ విజయం ఫలితమన్నారు.

# మహిళలకు ఉచిత ప్రయాణం.. పురుషులకు బంపర్ ఆఫర్..!

తెలంగాణ: చికెన్ ధరలు ప్రతీ రోజూ మారుతూ ఉంటాయన్న సంగతి తెలిసిందే. ఏ రోజు ఏ ధర ఉంటుందో తెలియదు. ఇలానే స్థిరంగా ఉండాల్సిన బస్సు ఛార్జీలు ప్రతీ రోజు మారుతున్నాయని తెలంగాణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాఖీ పండుగ వేల తమ సోదరితో రాఖీ కట్టించుకునేందుకు ఊర్లకు వెళ్లిన సోదరులకు భారీ షాక్ తగిలింది. రూ.100 ఉండాల్సిన బస్సు ఛార్జీలు దాదాపు 70 శాతం వరకు కొన్ని ఏరియాల్లో పెంచారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణలో ఆర్టీసీ బస్సు ఛార్జీలు అడ్డగోలుగా పెరిగాయి. దీనితో ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పురుష ప్రయాణికులు ఈ ఛార్జీల పెంపుతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 50 నుంచి 100




శాతం వరకు ఛార్జీలు పెంచారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పండుగల వేళ ప్రజలు తమ సొంత ఊళ్లకు సురక్షితంగా, సులభంగా వెళ్లేందుకు ప్రభుత్వాలు ఏర్పాట్లు చేయాలి కానీ.. ఇలా ఛార్జీలు పెంచి వారిపై భారం మోపడం సరికాదని విమర్శిస్తున్నారు.

ఛార్జీల పెంపు వివరాలు..

వివిధ మార్గాల్లో పెరిగిన ఛార్జీలు సామాన్య ప్రయాణికులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. సోషల్ మీడియాలో నెటిజన్లు వివిధ మార్గాల్లో పెంచిన ఛార్జీల గురించి పోస్టులు పెడుతున్నారు.

నాగర్‌కర్నూల్ నుండి హైదరాబాద్‌కు సాధారణ ఛార్జీ రూ.100 ఉన్నప్పుడు.. ఇప్పుడు అది పెరిగింది. నల్గొండ నుండి మిర్యాలగూడకు సాధారణంగా రూ.60 ఉండే ఛార్జీని రూ.120కి పెంచారు. ఎల్బీ నగర్ నుండి సూర్యాపేటకు రూ.200 ఉండే ఛార్జీని రూ.310కి పెంచారు. జేబీఎస్ నుండి కామారెడ్డికి ఛార్జీ రూ. 240 నుండి రూ.340కి పెరిగింది.

ఈ ధరల పెరుగుదలపై ఒక ప్రయాణికుడు కండక్టర్‌ను అడగగా.. 'పండుగ సందర్భంగా ప్రభుత్వం రేట్లు పెంచింది' అని జవాబు రావడంతో ఆశ్చర్యపోయారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం, దాని భారాన్ని పురుషులపై మోపుతోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాఖీ పండుగ రోజున సోదరీమణులకు సోదరులు బహుమతులు ఇస్తే.. ప్రభుత్వం మాత్రం పురుష ప్రయాణికులకు ఛార్జీల భారం బహుమతిగా ఇచ్చిందని సోషల్ మీడియాలో వ్యంగ్యంగా కామెంట్లు పెడుతున్నారు. చికెన్ ధరలు లాగా ఆర్టీసీ ఛార్జీలు ఎప్పుడూ ఒకే విధంగా ఉండటం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

## బీజేపీ తీర్థం పుచ్చుకున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే

తెలంగాణ: అచ్చంపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు. ఆయన ఒక్కరే బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో అనుచరులు ఎవరూ పాల్గొనలేదు. అనంతరం మాట్లాడిన గువ్వల పార్టీలో క్రమశిక్షణగల కార్యకర్తగా పని చేస్తానని చెప్పారు.

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. అచ్చంపేట బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు కాషాయం తీర్థం పుచ్చుకున్నారు. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. రాంచందర్ రావు కండువా కప్పి గువ్వలకు పార్టీలోకి ఆహ్వానించటం తోపాటు సభ్యత్వం అందించారు. ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి గువ్వల బాలరాజు రాజీనామా చేసిన విషయం తెలిసిందే.



అనంతరం మాట్లాడిన గువ్వల... బీజేపీలో తన జర్నీని సామాన్య కార్యకర్త మాదిరిగా ప్రారంభిస్తానని చెప్పారు. దేశ రక్షణలో, అవినీతి రహిత సమాజం కోసం పోరాడుతున్న బీజేపీలో సామాన్య కార్యకర్తగా ఉంటానని చెప్పారు. గత రెండు దశాబ్దాలు నిబద్ధన కలిగిన కార్యకర్తగా బీఆర్ఎస్ పార్టీలో పని చేశానని.. అదే స్ఫూర్తిని బీజేపీలోనూ కొనసాగిస్తానని చెప్పారు. తాను పార్టీ మారటానికి అనేక కారణాలు ఉన్నాయని అన్నారు. కార్యకర్తలకు చెప్పకుండా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినందుకు అచ్చంపేట ప్రజలకు క్షమాపణలు చెబుతున్నానని అన్నారు.

తాను ఇలా చేయటానికి బీఆర్ఎస్ పార్టీనే కారణమని అన్నారు. తాను పార్టీ మారుతున్నట్లు ముందే తెలిస్తే.. బీఆర్ఎస్ ప్లాన్ బీ అమలు చేసి తన ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రయత్నం చేస్తుందన్న కారణంతోనే ఎవరికీ చెప్పకుండా రిజైన్ చేసినట్లు తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుతో తనకు చాలా ఏళ్లుగా పరిచయం ఉందని.. ఆయన తాను నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరగకుండా పోరాటం చేస్తున్నారన్నారు. అదే స్ఫూర్తిని తాను కొనసాగిస్తాని గువ్వల వెల్లడించారు.

బీజేపీలో చేరకముందు ఒక మీడియా ప్రతినిధితో మాట్లాడిన ఆయన.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. 'కేటీఆర్ నాకంటే పెద్దోడేమీ కాదు. ఆయన విదేశాల్లో చదువుకున్నాడేమో కానీ, నాకున్న అనుభవం ఆయనకు లేదు. రాబోయే రోజుల్లో నేనేంటో కేటీఆర్‌కు చూపిస్తా. ఆయనను గ్రామాల్లో కూడా అడుగుపెట్టనివ్వను' అని గువ్వల బాలరాజు ఘాటుగా విమర్శించారు. తనతో పాటు ఎవరూ పార్టీలో చేరడం లేదని, తాను ఒక్కడినే ఇవాళ బీజేపీలో చేరుతున్నానని ప్రకటించారు. ఈ ప్రకటనతో ఆయన అనుచరులు, ఇతర నాయకులు ఆయనతో కలిసి బీజేపీలోకి వెళ్లలేదని స్పష్టమైంది. అందుకు తగ్గట్లే.. ఇవాళ ఆయన ఒక్కడే బీజేపీలో చేరారు.

# సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు..

తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికలు హైకోర్టు ఆదేశాల ప్రకారమే జరుగుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని ప్రభుత్వం ప్రస్తావించలేదని.. బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లుకు బీజేపీ మద్దతునిచ్చి ఇప్పుడు అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు.

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటన చేశారు. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగానే రాష్ట్రంలో సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలు జరుగుతాయని పొన్నం స్పష్టం చేశారు. ముస్లిం రిజర్వేషన్ల అంశాన్ని తమ ప్రభుత్వం ఎక్కడా ప్రస్తావించలేదని ఆయన పేర్కొన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. స్థానిక సంస్థల ఎన్నికలపై జరుగుతున్న ప్రచారంపై వివరణ ఇచ్చారు. అసెంబ్లీలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే బిల్లును ప్రవేశపెట్టినప్పుడు బీజేపీ నేతలు మద్దతు పలికారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు ఆ పార్టీ కావాలనే ఎన్నికలను అడ్డుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ముస్లింలకు



రిజర్వేషన్లు కల్పిస్తున్నామంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఫైరయ్యారు. ఇప్పటికైనా కుట్రలను మానుకొని బీసీలకు న్యాయం చేయాలని ప్రతిపక్షాలను కోరారు. ఇక స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేసింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ జరిపిన హైకోర్టు.. స్థానిక సంస్థల ఎన్నికలను వీలైనంత త్వరగా నిర్వహించాలని ప్రభుత్వానికి సూచించిం ది. అయితే బీసీ రిజర్వేషన్లు ఖరారు చేసేటప్పుడు సుప్రీంకోర్టు ఆదేశాలైన ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను పాటించాలని ఆదేశించింది. దీని ప్రకారం.. రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల స్థితిగతులపై ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయడం, ఈ కమిషన్ సిఫారసుల ఆధారంగా స్థానిక సంస్థల్లో బీసీలకు ఎంత రిజర్వేషన్లు కల్పించవచ్చో లెక్కించడం, మొత్తం రిజర్వేషన్లు 50 శాతానికి మించకుం డా చూడటం వంటివి చూడాలన్నారు. ఈ ట్రిపుల్ టెస్ట్ నిబంధనలను పూర్తి చేసి హైకో ర్టుకు నివేదిక సమర్పించిన తర్వాతే ఎన్నికల ప్రక్రియను కొనసాగించాలని హైకోర్టు సూచించి ంది. ఈ ఆదేశాలకు అనుగు ణంగానే తమ ప్రభుత్వం ఎన్నికలను నిర్వహిస్తుం దని మంత్రి పొన్నం స్పష్టం చేశారు. ప్రభుత్వం త్వరలోనే ఈ ప్రక్రియ ను పూర్తి చేసి ఎన్నికలకు మార్గం సుగమం చేస్తుందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చిన సర్కార్ బిల్లును రాష్ట్రపతికి పంపింది.

# 'సృష్టి' ఫెర్టిలిటీ కేసులో కీలక పరిణామం..

హైదరాబాద్: సంచలనం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో ఈడీ రంగంలోకి దిగింది. నమ్రత చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా కోట్లు సంపాదించారని ఈడీ అనుమానిస్తోంది. ఆమె కార్యకలాపాలు ఎనిమిది రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నట్లు గుర్తించారు. నిరుపేద కుటుంబాల పిల్లలను కొనుగోలు చేసి, సంతానం లేనివారికి అమ్మినట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో 40 కోట్ల రూపాయల వరకు మనీలాండరింగ్ జరిగినట్లు అనుమానిస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలు రావడంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. ఈ కేసు వివరాలను సమర్పించాల్సిం దిగా ఈడీ అధికారులు హైదరాబాద్ పోలీసులకు లేఖ రాశారు. చైల్డ్ ట్రాఫికింగ్ ద్వారా డాక్టర్ నమ్రత కోట్లు సంపాదించారని ఈడీ అనుమానిస్తోంది. ఆమె కార్యకలాపాలు ఎనిమిది రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో ఇప్పటికే 30 మందిని అరెస్టు చేసి విచారించగా.. పలు కీలక విషయాలు బయటపడ్డాయి. నిరుపేద కుటుంబాలను లక్ష్యంగా చేసుకొని వారి పిల్లలను కొనుగోలు చేస్తున్న ముగ్గురు దళారులను విశాఖపట్నంలోని కేజీహెచ్‌లో పోలీసులు ఇటీవల అరెస్టు చేశారు. ఈ దళారులకు డాక్టర్ నమ్రతకు మధ్య సంబంధాలు ఉన్నాయని పోలీసులు అనుమా నిస్తున్నారు. ఈ దళారుల ద్వారానే ఆమె చైల్డ్ ట్రాఫికింగ్‌కు పాల్పడుతున్నట్లు ప్రాథమిక విచా రణలో తేలింది. ఈ కేసులో పోలీసులు లోతుగా దర్యాప్తు చేయగా.. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్‌లో గర్భం రాని మహిళలకు పిల్లలను అమ్మి సరోగసి, ఐవీఎఫ్ ద్వారా వారికి జన్మనిచ్చినట్లుగా నకిలీ ధ్రువపత్రాలు సృష్టించినట్లు బయటపడింది.

ప్రధాన నిందితురాలు డాక్టర్ నమ్రత భర్త సురేశ్, ఆమె చెల్లి కీర్తి, పలువురు ఉద్యోగులు ఈ దందాలో భాగమయ్యారు. పిల్లల కొనుగోలుకు రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు ఖర్చు చేసి.. వారిని సంతానం లేని వారికి రూ.20 లక్షల నుంచి రూ.40 లక్షలకు విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ డబ్బును వివిధ మార్గాల ద్వారా మనీలాండరింగ్ చేశారన్న ఆరోపణలు రావడంతో ఇప్పుడు ఈడీ దృష్టి పెట్టింది. మొత్తంగా హవాల రూపంలో పిల్లల్ని విక్రయించి రూ.40 కోట్ల వరకు సంపాదించనట్లు పోలీసులు గుర్తించారు. మొత్తం 86 మంది పిల్లల్ని చైల్డ్ ట్రాఫికింగ్ చేసినట్లు తేలింది. ప్రస్తుతం ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. ఈడీ ఎంట్రీతో కేసు మరింత కీలక మలుపు తీసుకుంది. డాక్టర్ నమ్రత ఆర్థిక లావాదేవీలు, ఆమెకు సంబంధించిన ఆస్తుల వివరాలపై ఈడీ దృష్టి సారించింది. పోలీసుల దర్యాప్తు, ఈడీ విచారణ పూర్తి కాగానే ఈ కేసులో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## నాగార్జునసాగర్ గేట్లు మళ్లీ ఓపెన్

శ్రీశైలం: తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని కృష్ణా, గోదావరి నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ముఖ్యంగా కృష్ణా నదిపై ఉన్న జూరాల, శ్రీశైలం, తుంగభద్ర, నాగార్జున సాగర్ ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. నల్లమల అటవీ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలు, శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వస్తున్న వరద కారణంగా నాగార్జున సాగర్ జలాశయానికి వరద పోటెత్తుతోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు జలాశయం రెండు గేట్లను 5 అడుగుల మేర పైకి ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

రెండు గేట్ల ద్వారా 16,200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం సాగర్ జలాశయంలో నీటిమట్టం 590 అడుగుల వరకు చేరుకుంది. గతంలో వచ్చిన భారీ వరదల సమయంలో అధికారులు అన్ని గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు.

వరద తగ్గిన అనంతరం వాటిని మూసివేశారు. ఇప్పుడు మళ్ళీ వరద ప్రవాహం పెరగడంతో దిగువకు నీటిని వదులుతున్నారు.

శ్రీశైలం జలాశయానికి కూడా జూరాల ప్రాజెక్టు నుంచి భారీగా వరద వస్తోంది. ఈ నేపథ్యంలో ఈరోజు సాయంత్రం శ్రీశైలం గేట్లను ఎత్తివేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తు తం జలాశయంలో నీటిమట్టం గణనీయంగా పెరిగింది. దిగువన ఉన్న ప్రాజెక్టులకు కూడా వరద ఉధృతి పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని హెచ్చరికలు జారీ చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల పథకం..

ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు గుడ్‌న్యూస్. ఇకపై ఇండ్ల నిర్మాణం ఏస్థాయిలో ఉంది, బిల్లుల చెల్లింపు తదితర వివరాలు ఈజీగా ట్రాక్ చేయవచ్చు. ఆ వివరాలు పూర్తిగా ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. పారదర్శకతను పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్లు వెబ్‌సైట్‌లో అధికారులు మార్పులు చేశారు. లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, తమ వివరాలను తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ, హిందీ భాషల్లో సులభంగా చూసుకోవచ్చు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు శుభవార్త. ఇకపై ఇంటి నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపు వంటి సమగ్ర వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉండనున్నాయి. ప్రభుత్వం పారదర్శకతను పెంచే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఇందిరమ్మ ఇండ్లు వెబ్‌సైట్‌లో మార్పులు చేసి, లబ్ధిదారుల సమాచారాన్ని నేరుగా చూసుకునే వీలు కల్పించినట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ తెలిపారు. ఈ సౌకర్యం వల్ల లబ్ధిదారులు ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. కార్యాలయాల చుట్టూ తిరిగేందు సమయం, డబ్బులు వృథా అవుతుండగా.. ఆ సమస్యకు చెక్ పెట్టేందుకు వెబ్‌సైట్‌లో మార్పులు చేశారు. ప్రజల సౌకర్యార్థం ఈ వెబ్‌సైట్‌లో సమాచారం తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ, హిందీ భాషల్లో అందుబాటులో ఉంచారు. దీనివల్ల భాషాపరమైన సమస్యలు లేకుండా ప్రజలు సులభంగా తమ వివరాలను తెలుసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3 లక్షల ఇళ్లను ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేయగా.. వాటి నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. మార్క్ అవుట్, పునాదులు, గోడలు, స్లాబ్ వంటి నిర్మాణ పనుల వివరాలను



ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో పొందుపరుస్తున్నారు. ఈ సమాచారం ఆధారంగానే లబ్ధిదారులకు నాలుగు విడతలుగా రూ.5 లక్షల ఆర్థిక సాయం విడుదల చేస్తున్నారు.

తమ ఇంటి నిర్మాణ బిల్లు ఏ స్థాయిలో ఉంది? ఏ అధికారి వద్ద ఆగిపోయింది? వంటి వివరాల కోసం లబ్ధిదారులు గతంలో హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయాలు, కలెక్టరేట్లు, ఎంపీడీవో కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఈ సమాచారం అంతా ఆన్‌లైన్‌లోనే లభిస్తుంది. బిల్లు ఏ కారణంతో ఆగిపోయిందో కూడా తెలుసుకునే వీలు ఉండటంతో, లబ్ధిదారులు ఆ లోపాలను సరిదిద్దుకునే అవకాశం ఉంటుంది.

ఆన్‌లైన్‌లో వివరాలు చెక్ చేయడం ఎలా?

లబ్ధిదారులు తమ వివరాలు తెలుసుకోవడానికి %https://indirammaindlu.telangana.gov.in%/ అనే వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

వెబ్‌సైట్‌లో 'అప్లికేషన్ సెర్చ్' బటన్‌పై క్లిక్ చేయాలి.ఆ తర్వాత 'సెర్చ్ బై' ఆప్షన్‌లో ఆధార్ లేదా మొబైల్ నెంబర్ వంటి వివరాలను ఎంచుకోవాలి.

వివరాలు నమోదు చేయగానే, స్క్రీన్‌పై లబ్ధిదారుని పూర్తి సమాచారం, ఇంటి నిర్మాణ పురోగతి, బిల్లుల చెల్లింపు తేదీలు, చెల్లించిన మొత్తం వంటి వివరాలు కనిపిస్తాయి.

అంతేకాకుండా, లబ్ధిదారుల సమాచారంలో ఏవైనా లోపాలు ఉంటే, అవి కూడా వెబ్‌సైట్‌లో కనిపిస్తాయి. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు.




## ఇక నుంచి వారికి ఉచిత విద్య..

తెలంగాణ: కొంత మంది ఉన్నత చదువులు చదివి.. పెద్ద ఉద్యోగం చేయాలనే ఆశతో ఉంటారు. కానీ దానికి తగ్గట్లు ఆర్థిక స్థోమత, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడంతో మధ్యలో తమ చదువులు ఆపేసి ఏదో ఒక ఉద్యోగం చేస్తుంటారు. ఇక మహిళలకు అయితే పెళ్లి చేసి.. తమ బాధ్యతలను తీర్చుకుంటారు చాలా మంది తల్లిదండ్రులు. కానీ.. వారికి ఇంకా చదవాలనే కోరిక మాత్రం అలానే ఉండిపోతుంది. అలాంటి వారి కోసం ఓపెన్ విద్య అనేది ఒక వరంలాంటిది. ముఖ్యంగా తెలంగాణలో డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇలాంటి వారి ఎందరో కలలను నెరవేర్చింది. మధ్యలో చదువు ఆపేసిన వారికి.. ఉద్యోగం చేస్తూ చదువుకోవాలనుకునే వారికి వారి కోరికలను తీర్చింది.

కొంతమంది ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని ఆశపడతారు. అయితే ఆర్థిక, కుటుంబ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల చాలా మంది తమ చదువులను మధ్యలోనే ఆపేస్తుంటారు. అలాంటి వారిలో మహిళలు, మారుమూల ప్రాంతాల ప్రజలు ఎక్కువగా ఉంటారు. ఇలా చదువుకు దూరమైన వారికి, ఉద్యోగం చేస్తూనే చదువుకోవాలనుకునే వారికి డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఒక గొప్ప అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ యూనివర్సిటీ ప్రతి సంవత్సరం డిగ్రీ, పీజీ, డిప్లొమా వంటి అనేక కోర్సులకు అడ్మిషన్లు ప్రకటిస్తుంది. ఇప్పుడు.. ఒక కొత్త నిర్ణయంతో ఈ యూనివర్సిటీ మరింత మందికి చేరువ కానుంది.

ఆదివాసీ విద్యార్థులకు ఉచిత విద్య..

డా. బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఆదివాసీ విద్యార్థులకు ఉచిత విద్య అందించనున్నట్లు ప్రకటించింది. యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి ఈ విషయాన్ని వెల్లడించారు. యూనివర్సిటీ గడిచిన నాలుగు దశాబ్దాలుగా లక్షలాది మందికి ఉన్నత విద్య అందించినా, ఇంకా కొన్ని వర్గాల ప్రజలు చదువుకు దూరంగా ఉన్నారని, అందులో ముఖ్యంగా ఆదివాసీ తెగలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ సమస్యను గుర్తించిన యూనివర్సిటీ, వారికి ఉన్నత విద్యను అందించాలని నిర్ణయించుకుంది.

ప్రణాళిక లక్ష్యాలు, ప్రయోజనాలు..

యూనివర్సిటీ నినాదం "Education at your doorstep"కు అనుగుణంగా, మారుమూల ప్రాంతాల్లో కూడా స్టడీ సెంటర్లు ఏర్పాటు చేసినప్పటికీ.. ఆదివాసీలకు ఇంకా పూర్తిస్థాయిలో చేరువ కాలేకపోయామని యూనివర్సిటీ అధికారులు గుర్తించారు. అందుకే వారికి ఆర్థిక భారం లేకుండా, చదువుకు కావలసిన వనరులు అందించడానికి ఈ ప్రణాళికను రూపొందించారు.

ఈ పథకం ప్రకారం.. ఆదివాసీ విద్యార్థులు ఎటువంటి బోధనా రుసుము చెల్లించాల్సిన అవసరం లేదు. కేవలం రూ.500 నామమాత్రపు అడ్మిషన్ ఫీజుతో వారు డిగ్రీ కోర్సుల్లో చేరవచ్చు. అంతేకాకుండా వారికి ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందిస్తారు. వసూలు చేసే ఆ డబ్బులు కూడా పుస్తకాల కోసమే అని తెలిపారు. రాష్ట్రంలోని గోండు, కోయ, చెంచు వంటి తెగలకు చెందిన విద్యార్థులకు ఈ పథకం అండగా నిలుస్తుంది. రాబోయే ఐదేళ్లలో కనీసం వెయ్యి మంది ఆదివాసీ విద్యార్థులను పట్టభద్రులుగా చూడాలని యూనివర్సిటీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రణాళిక వల్ల చదువుకు దూరంగా ఉన్న ఆదివాసీ యువత తమ కలలను సాకారం చేసుకునే అవకాశం లభిస్తుంది. ఇటీవల చదువుతో పాటే.. నెల నెలా స్టైఫండ్ పొందేందుకు ఓ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే.

ఈ ప్రణాళికలో చేరడానికి చివరి తేదీ ఆగస్టు 13. పూర్తి వివరాల కోసం యూనివర్సిటీ హెల్ప్ డెస్క్ లేదా వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు. 40-23680333 / 040-23680555.. కాల్ సెంటర్ : 1800 5990 101 లేదా వెబ్ సైట్.. %www.braou.ac.in | www.online.braou.ac.in%ను సంప్రదించవచ్చు.

## త్వరలో ఏఐ యూనివర్సిటీ..

### గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా హైదరాబాద్

తెలంగాణ: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కీలక ప్రకటన చేశారు. విద్యార్థులు, నిపుణుల కోసం ప్రత్యేకంగా ఒక ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. దీని ద్వారా సాంకేతిక రంగంలో నూతన శకం ప్రారంభం కానుందని చెప్పారు. తెలంగాణలో కృత్రిమ మేధస్సు సాంకేతికతకు ప్రాధాన్యత ఇస్తూ.. విద్యార్థులు, నిపుణుల కోసం ఒక ప్రత్యేక ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ యూనివర్సిటీ ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ కోర్సులను అందిస్తుందని చెప్పారు. శనివారం (ఆగస్టు 9) రాయదుర్గంలోని హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలో ఏప్యాప్సిస్ సంస్థ గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. హైదరాబాద్ ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక అభివృద్ధికి ఒక ప్రధాన కేంద్రంగా ఎదుగుతోందని పేర్కొన్నారు. గతంలో నగరంలో కేవలం మూడు యూనికార్న్ కంపెనీలు ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య 30-40కి పెరిగిందని చెప్పారు. భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కంపెనీలు యూనికార్న్ స్థాయిని సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

ఏప్యాప్సిస్ సంస్థ విస్తరణ ప్రణాళికలు

ఏప్యాప్సిస్ సంస్థ చైర్మన్ ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ.. తమ సంస్థ కెనడాలోని గ్లోబల్ ఒరాకిల్‌తో కలిసి పనిచేస్తోందని, ప్రస్తుతం ఉన్న 200 మంది సిబ్బందిని రాబోయే రెండేళ్లలో 500 మందికి పైగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ విస్తరణలో భాగంగా అత్యాధునిక సౌకర్యాలతో 400 సీట్ల సామర్థ్యం గల గ్లోబల్ ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని వివరించారు.





# పెరుగు ఇలా వాడేయండి..!

భారతీయుల భోజనంలో పెరుగు కశ్చితంగా ఉండాల్సిందే. చాలామందికి ఎన్ని కూరలు ఉన్నా సరే చివరికి పెరుగుతోనే భోజనాన్ని ముగిస్తారు. పెరుగులో ప్రోబయోటిక్స్, మెగ్నీషియం, క్యాల్షియం, విటమిన్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ప్రతి రోజు పెరుగు తీసుకోవడం వల్ల మనం తీసుకున్న ఆహారం తేలికగా జీర్ణం అవ్వడమే కాకుండా మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థ కూడా బలపడుతుంది. మన దేశంలో పెరుగును ఇంట్లోనే తయారు చేస్తారు. కొన్నిసార్లు పెరుగు ఎక్కువగా తోడేస్తే.. మిగిలిపోతుంది. కొంతమంది పెరుగు మిగిలితే.. వృథాగా పారేస్తూ ఉంటారు. మిగిలిన పెరుగును ఉపయోగకరంగా ఎలా వాడుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

స్మూతీస్.. మీరు క్రీమీ, హెల్తీ స్మూతీ తయారు చేసుకోవలనుకుంటే.. మిగిలిన పెరుగును ఉపయోగించండి. పెరుగులో తేనె, కొంచె ఐస్, చియా విత్తనాలు వేసుకుంటే.. టేస్టీ స్మూతీ తయారైపోతుంది.

మెరినేడ్‌లు.. చికెన్, మటన్, టోపీ వంటివి మెరినేడ్‌ల కోసం పెరుగును బేస్‌గా ఉపయోగించవచ్చు. . పెరుగులో ఉండే ఆమ్లత్వం ప్రోటీన్‌ను మృదువుగా, రుచిగా మారుస్తుంది. మీ డిష్ ఇంకా టేస్టీగా మారుతుంది. సలాడ్ డ్రెస్సింగ్.. సాలడ్ డ్రెస్సింగ్‌కు మిగిలిపోయిన పెరుగును వాడొచ్చు. పెరుగులో హెర్బ్స్, నిమ్మరసం, వెల్లుల్లి, ఆలివ్ నూనె వేసి.. సలాడ్ డ్రెస్సింగ్‌గా వాడుకోవచ్చు. ఇది మీ సలాడ్‌కు మంచి రుచిని ఇస్తుంది. డిప్స్.. మిగిలిపోయిన పెరుగులో.. హెర్బ్స్, మసాలాలు, వేయించిన వెల్లుల్లి వేసి కలిపితే అద్భుతమైన డిప్‌గా తయారవుతుంది. ఇది కూరగాయలు, చిప్స్, పిటా బ్రెడ్‌లకు డిప్‌గా వాడొచ్చు. లస్సీ..పెరుగులో నీళ్లు, చక్కెర వేసి రుచికరమైన లస్సీగా తయారు చేయవచ్చు. బేకింగ్.. బేకింగ్ రెసిపీలలో పాలకు బదులుగా పెరుగు వాడొచ్చు. ఇది కేక్‌లు, మఫిన్, పాన్‌కేక్‌లు తయారు చేయడానికి పెరుగు వాడొచ్చు. పాప్సికల్స్.. పాప్సికల్ అచ్చులలో పెరుగును పోసి, పండ్లు వేసి ఫ్రీజర్‌లో ఉంచండి. ఇది ఐస్‌క్రీమ్‌లో ఉంటుంది. రైతా.. మిగిలిన పెరుగుతో టేస్టీ.. టేస్టీ రైతా తయారు చేయవచ్చు. పెరుగులో.. కీరా, టమాటా, ఉల్లిపాయ ముక్కలు, మసాలా వేస్తే.. రిఫ్రెష్ ఇండియన్ రైతాగా తయారవుతాయి. దీన్ని బిర్యానీ, మసాలా కూర్లో కలిపి తినొచ్చు.

హెయిర్ ప్యాక్.. మిగిలిన పెరుగును హెయిర్ ప్యాక్‌లో యాడ్ చేసుకోవచ్చు. పెరుగులో ఉండే పోషకాలు జుట్టుకు మంచి కండిషనర్‌గా పనిచేసి వెంట్రుకలకు బలాన్ని, మెరుపునూ ఇస్తాయి. అలాగే ఈ ప్యాక్స్ ఎండ, కాలుష్యాల నుంచి కూడా జుట్టును కాపాడడంలో సహాయపడతాయి.

ఫేస్ ప్యాక్.. ఫేస్ ప్యాక్‌లో పెరుగు యాడ్ చేసుకుంటే.. మీ సౌందర్యం రెట్టింపు అవుతుంది. పెరుగులో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ బి 6, విటమిన్ బి 12,ఏ, డి వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు చర్మానికి మేలు చేస్తాయి. పెరుగులో ఉండే లాక్టిక్ యాసిడ్ చర్మం నుంచి మృతకణాలను తొలగిస్తుంది, ముడతలు, వృద్ధాప్య ఛాయలను మాయం చేస్తుంది. లాక్టిక్ యాసిడ్ చర్మాన్ని మృదువుగా, తేమగా ఉంటుంది. ఇది ముఖానికి గ్లోను పెంచుతుంది, మొటిమలు రాకుండా రక్షిస్తుంది.




వర్షాకాలంలో పిల్లల్ని జబ్బుల బారిన పడకుండా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందులో ముఖ్యంగా, వారికి ఊరికే జలుబు, దగ్గు వస్తుంది.

# పిల్లలకి జలుబు వస్తే తల్లులు కచ్చితంగా ఇలా చేయాల్సిందే..



అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే పిల్లల్లో సమస్య చాలా వరకూ తగ్గుతుంది. మరి అవేంటో చూద్దాం. పిల్లలు పుట్టాక ఓ సంవత్సరం వరకూ వారిని జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఇక అది వర్షాకాలమైతే ఇక చెప్పాల్సిన అవసరం లేదు. జలుబు, దగ్గు అయితే, ఈ కాలంలో ఎక్కువగా వేధిస్తుంటాయి. ఈ టైమ్‌లో తల్లులు కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. వీటి వల్ల సమస్య తగ్గుతుంది. పాలు.. పిల్లలకి జలుబు అయినప్పుడు పాలు ఇవ్వాలనుకుంటే పడుకోబెట్టకుండా కూర్చోని ఇవ్వడం మంచిది దీని వల్ల శ్లేష్మ ప్రవాహం పెరగకుండా ఉంటుంది. నాసికా రద్దీ తగ్గుతుంది. డీహైడ్రేషన్ కూడా తగ్గుతంది. శ్లేష్మాన్ని తొలగించడం..పిల్లలు పుట్టినప్పట్నుంచీ ఆరు నెలల వరకు కేవలం ముక్కుద్వారే శ్వాస తీసుకుంటారకు. కాబట్టి, జలుబు అయినప్పుడు వారి ముక్కుని క్లీన్ చేయడం వల్ల ఈజీగా ఊపిరి పీల్చుకుంటారు. పిల్లలకి చన్నీరు తగలకుండా వేడి నీటితో స్నానం చేయడం, కఫం క్లీన్ చేయండి. వీలైతే ఆవిరిని పట్టే ప్రయత్నం చేయండి. ఇది ఎక్కువగా వేడిగా ఉండకూడదు. దీని వల్ల శ్లేష్మాన్ని కరిగించి గొంతుని రిలాక్స్ చేస్తుంది. రెస్ట్.. పిల్లల ఇమ్యూనిటీని పెంచడం చాలా ముఖ్యం. అందుకోసం హ్యాపీగా నిద్రపోయేలా చూడండి. దీని వల్ల వైరస్‌లు ఎక్కువగా సోకవు. ఇక పిల్లల్ని హత్తుకుని పడుకోవడం చాలా ముఖ్యం. స్నానం.. పిల్లలకి జలుబు, జ్వరం వచ్చినప్పుడు టెంపరేచర్ ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు వేడి నీటిలో గుడ్డని ముంచి బాడీని క్లీన్ చేయండి. దీని వల్ల ఇబ్బంది లేకుండా ఉంటుంది. డాక్టర్‌ని కలవడం.. పిల్లలకి 3 నెలల కంటే తక్కువగా ఉండి జ్వరం ఉంటే కచ్చితంగా డాక్టర్‌ని కలవాలి. మీకు జలుబు ఉండి శ్వాస తీసుకోవడం లో ఇబ్బందిగా ముందుగా డాక్టర్‌కి చెప్పాలి. దగ్గుగా ఉండి రోజుకి సమస్య పెరిగితే వెంటనే డాక్టర్స్ సలహా తీసుకోవాలి. హ్యూమిడిఫైయర్.. అదే విధంగా, రాత్రుళ్ళు వాతావరణం చల్లగా ఉంటుంది. ఇలాంటి టైమ్‌లో హ్యూమిడిఫై యర్ వాడండి. దీని వల్ల వాతవరణం పొడిగా మారు తుంది. దగ్గు, ముక్కు దిబ్బడ తగ్గుతుంది. ఇలాంటి టిప్స్ పాటించడం వల్ల జలుబు, దగ్గు చాలా వరకూ తగ్గుతాయి. కాబట్టి కచ్చితంగా ఎప్పటికప్పుడు పిల్లల్ని జాగ్రత్తగా చూసుకుంటూ ఉండాలి.

# వయసు ఎక్కువగా ఉన్న ఆడవారిని చేసుకుంటే...




కొంతమంది మగవారు తమకంటే పెద్ద వయసు ఉన్నవారిని పెళ్ళి చేసుకుంటున్నారు. ఇలాంటి సందర్భంలో కొన్ని సమస్యలు వస్తాయి. అవేంటో తెలుసుకోండి. ముందుకాలంలో పెళ్ళి అంటే కొన్ని విషయాలను ఎక్కువగా పట్టించుకునేవారు. అలాంటివాటిలో వయస్సు కూడా ఒకటి. నేటి కాలంలో అలాంటివాటినేం పట్టించుకోకుండా తమకంటే పెద్ద వయసు ఉన్న స్త్రీలను కూడా మ్యారేజ్ చేసుకోవడానికి ముందుకొస్తున్నారు యువకులు.

అలాంటప్పుడు కొన్ని సమస్యలు వస్తాయి. అవేంటో పూర్తి వివరాలు తెలుసుకోండి.

ఒప్పుకోవడం.. ఏదైనా విషయంలో ఓ నిర్ణయం తీసుకున్నప్పుడు కచ్చితంగా మీ ఫీమేల్ పార్టనర్ కచ్చితంగా ఒప్పుకోవాలి. ఇందులో అన్ని ఆమెకి నచ్చితేనే ఒప్పుకుంటుంది. అందుకే ఏదైనా నిర్ణయం తీసుకోవడంలో ఆమెని ఒప్పించి తీరాల్సిందే.

పేరెంట్స్.. ఇక వయసు పెద్ద అమ్మాయిని పెళ్ళి చేసుకోవడంలో మరో ఇబ్బంది ఏంటంటే.. పేరెంట్స్ ఒప్పుకోవడం కాస్త కష్టం. వయసు పెద్దగా ఉన్నవారిని పెళ్ళి చేసుకోవడం వారికి అస్సలు ఇష్టం ఉండదు. కాబట్టి, ఈ విషయంలో ఇబ్బంది పడాల్సి వస్తుంది.

కంట్రోలింగ్.. మ్యారేజ్‌కి ముందు, తర్వాతైన మగవారు కాస్త ఇండిపెండెంట్‌గా ఉండాలని కోరుకుంటారు. వారిని ఎవరు కంట్రోల్ చేయొద్దొనుకుంటారు. అయితే,





వయసులో పెద్దవారిని మ్యారేజ్ చేసుకుంటే కాస్త కంట్రోల్‌లో ఉండాల్సి ఉంటుంది. దీని వల్ల కాస్త సమస్యలు వస్తాయనే చెప్పొచ్చు. పైచేయి.. వయస్సు పెద్దగా ఉన్న స్త్రీలను మ్యారేజ్ చేసుకున్నప్పుడు ఆడవారు కొద్దిగా పైచేయిగానే ఉంటారు. మగవారు మామూలు సందర్భాల్లో ఎక్కువగా అధికారం చెలాయిస్తే.. వయసు ఎక్కువగా ఉన్న స్త్రీలని మ్యారేజ్ చేసుకుంటే వారే పైచేయిగా ఉంటారు.

పెళ్ళి అంటే.. ప్రేమ అనేది కులం, మతం, వయస్సు, రంగు, డబ్బుని చూడదు. కానీ, వివాహంలో చాలా అడ్డంకులు ఉంటాయి. అందులో పైవన్నీ వాటితో వయస్సు అనే అంశం కూడా పోటీ పడుతుంది. నేటి కాలంలో వీటిని పట్టించుకోకుండా చాలా మంది తమకి నచ్చితే వయసులో పెద్దవారిని కూడా మ్యారేజ్ చేసుకుంటున్నారు. అయితే, ఇలాంటి పరిస్థితుల్లో కొన్ని సమస్యలు వస్తాయి. అవేంటో చూద్దాం. చివరిగా.. ఇక్కడ ఓ విషయం చెప్పాలి. పైన చెప్పిన సమస్యలన్నీ రావడం నిజమే. కానీ, ఇద్దరి మధ్య అండర్‌స్టాండింగ్ ఉండాలి. ప్రేమకి ఏ తేడాలు లేవు అన్నట్లుగా.. ఒకరినొకరు అర్థం చేసుకుంటే పెళ్ళి బంధంలోనూ ఎలాంటి గొడవలు రావు. కాబట్టి, ఈ విషయాలన్నీ గుర్తుపెట్టుకోండి.



# మీ డైట్‌లో చేర్చుకుంటే..

ఈ ఆకులు మీ డైట్‌లో చేర్చుకుంటే.. బీపీ కంట్రోల్‌లో ఉంటుంది, బరువు కూడా తగ్గుతారు..!

చామదుంపను చాలామంది ఇష్టంగా తింటూ ఉంటారు. ఈ దుంపతో పులుసు, వేపుడు, కూర చేసుకుని ఎంజాయ్ చేస్తూ ఉంటారు. చామదుంపు టేస్ట్‌గా ఉండటమే కాదు.. దీనిలో పోషకాలు అధికంగా ఉంటాయి. చామాకులు కూడా చామదుంపకు ఏమాత్రం తీసిపోవని నిపుణులు అంటున్నారు. ఈ ఆకులలో విటమిన్లు ఎ, సి, బి- కాంప్లెక్స్, కాల్షియం, పొటాషియం, ఐరన్, మెగ్నీషియం, ఒమేగా-3- ఫ్యాటీ యాసిడ్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పెద్ద.. పెద్ద ఆకులలో బీటా కెరోటిన్, ఫ్లెవనాయిడ్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు కూడా ఉంటాయి. చామాకులతోనూ చాలా రకాల వంటలు తయారు చేయవచ్చు. చామాకు బడీలు, పొట్లాలు.. ఇలా రకరకాల చేస్తూ ఉంటారు. చామాకు మన డైట్‌లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఈ స్టోరీలో చూసేద్దాం.

హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంచుతుంది.. హైపర్‌టెన్షన్ పేషెంట్స్ చామాకులు తింటే మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ ఆకుల్లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్‌లు ఉంటాయి. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ బీపీని కంట్రోల్‌లో ఉంచుతాయి. హై బీపీ ఉన్నవారు తప్పనిసరిగా వారి డైట్‌లో చామాకులను చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.?

రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది.. అనారోగ్యాలతో పోరాడటానికి, ఇన్ఫెక్షన్ల నుంచి రక్షణ పొందడానికి రోగనిరోధక వ్యవస్థ మెరుగ్గా ఉండటం చాలా ముఖ్యం. చామాకుల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, ఇన్ఫెక్షన్ల నుంచి పోరాడుతుంది. చామాకు ఆహారంలో చేర్చుకుంటే.. అనారోగ్యాల నుంచి రక్షణ పొందవచ్చు.

చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.. చామాకులలో పోషకాలు నిండి ఉంటాయి. వీటిలో కొవ్వు శాతం తక్కువగా ఉంటుంది. అదేవిధంగా ఫైబర్, మెథియోనిన్ అధికంగా ఉంటుంది. ఈ పోషకాలు చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడతాయి.


కళ్లకు మంచిది.. చామాకుల్లో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. ఇది కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది, దృష్టిని మెరుగుపరుస్తుంది. మీ డైట్‌లో ఈ ఆకుల చేర్చుకుంటే.. మయోపియా, కంటిశుక్లం వంటి కంటి సమస్యలను నివారించవచ్చు.

బరువు తగ్గుతారు.. చామాకులు బరువు తగ్గడానికి సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. చామాకులల్లో అధిక మొత్తంలో ప్రొటీన్, తక్కువ మొత్తంలో కొవ్వు ఉంటుంది. మీరు బరువు తగ్గాలనుకుంటే.. ఆహారంలో కచ్చితంగా ఈ ఆకులు చేర్చుకోండి. చామాకుల్లో కాల్షియం, పొటాషియం కూడా అధికంగా ఉంటాయి. కాల్షియం ఎముకలు, దంతాలను ధృఢంగా ఉంటుతుంది, పొటాషియం గుండె ఆరోగ్యాన్ని రక్షిస్తుంది.

ఎర్ర రక్తకణాల ఏర్పాటుకు సహాయపడుతుంది.. అనిమియాతో బాధపడే వ్యక్తులకు ఈ ఆకులు ఔషధంతో సమానం. చామాకుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది, ఇది ఎర్ర రక్త కణాలు ఏర్పడటానికి సహాయపడుతుంది.



# తెల్లబడ్డ జుట్టు నల్లగా..!



ఈ మధ్య కాలం కొంతమందిలో వయస్సుతో సంబంధం లేకుండానే జుట్టు తెల్లబడుతోంది. జన్యులోపం, అధిక ఒత్తిడి, హార్మోన్ల అసమతుల్యత, పోషకాల లోపం, ఆరోగ్య సమస్యలు, ఎండలో ఎక్కువగా తిరగడం వంటి కారణాల వల్ల.. చిన్నవయస్సు లోనే జుట్టు నెరిసిపోతుంది. చిన్నపిల్లల్లోనూ జుట్టు తెల్లబడ´టం మనం చూస్తున్నాం. ఆయుర్వేదం ప్రకారం, వాత, పిత్త, కఫ దోషాలు.. జుట్టు తెల్లగా మారడానికి కారణం అవుతాయి. చిన్న వయస్సులో జుట్టు తెల్లబడటానికి.. ప్రజాక పిత్తదోషం ఓ కారణం.జుట్టులో మెలనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది, చిన్న వయస్సులోనే జుట్టు తెల్లబడుతోంది. కొంతమందికి జన్యుపరమైన కారణాల వల్ల కూడా.. చిన్నవయస్సు లోనే జుట్టు తెల్లగా మారుతుంది. రక్తహీనత, యూవీ కిరణాల ప్రభావానికి ఎక్కువసేపు గురికావడం, జుట్టుపై కఠినమైన రసాయనాలను ఉపయోగించడం వంటి కారణాల వల్ల.. చిన్నతనంలో జుట్టు నెరుస్తుంది. జుట్టు నల్లగా మారే చికిత్సలు నేడు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. అయితే అవి దుష్ప్రభావాలు, ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. మీరు సురక్షిత మార్గం కోసం చూస్తుంటే.. కొన్ని సహజమైన చిట్కాలు సహాయపడతా యి. వీటిని పూర్తిగా నిరోధించలేం. కానీ, తెల్లజుట్టు పోతుంది. జుట్టు డ్యామేజ్ రివర్స్ అవుతుంది. రెండు టీస్పూన్ల నిమ్మరసం, బాదం నూనె 6 టీస్పూన్లు మిక్స్ చేసి.. జుట్టుకు అప్లై చేయాలి. దీన్ని స్కాల్ప్, హెయిర్ రూట్స్ మొత్తం అప్లై చేసి మీ వేళ్లతో మృదువుగా మసాజ్ చేయండి. దీన్ని 30 నిమిషాల పాటు ఉంచి మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి. ఇలా వారానికి ఒకసారి చేస్తే.. తెల్లజుట్టు క్రమక్రమంగా మాయం అవుతుంది. ఒక కప్పు కొబ్బరి నూనెలో 1 కప్పు కరివేపాకు వేసి చిన్నమంట మీద నూనె రంగు మారే వరకూ మరిగించండి. తర్వాత ఇది చల్లారిన తర్వాత మాడుకు, జుట్టుకు అప్లై చేయండి, ఆ తర్వాత సున్నితంగా మాడును మసాజ్ చేయండి. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. జుట్టు నెరవడం ఆలస్యం అవుతుంది. నిద్రపోయే ముందు జుట్టు తెల్లగా ఉన్న చోట దీనిని రాసుకోండి. రాత్రంతా ఉంచి ఉదయం గాఢత తక్కువున్న షాంపూతో శుభ్రం చేస్తే సరి.



ఉప్పుని వాడి అందాన్ని పెంచుకవచ్చు. దీనికోసం ఏదో చేయాల్సిన అవసరం లేదండి. మీరు ముఖం కడిగే నీటిలో కొద్దిగా ఉప్పు కలపండి. ఆ నీటితో ముఖాన్నీ కడిగితే చర్మానికి ఉన్న సమస్యలు తగ్గి చాలా అందంగా మారుతుంది. ఆ ప్రయోజనాలేంటో ఇప్పుడు చూద్దాం.


చర్మ సమస్యలు దూరం.. కొంతమందికి చర్మం ఎక్కువగా పొడిబారడం వల్ల సొరియాసిస్, ఎగ్జిమా వంటి సమస్యలు వస్తాయి. వీటి వల్ల అందం పాడవుతుంది. కాబట్టి, ఉప్పునీటితో చర్మాన్ని క్లీన్ చేసుకోండి. దీని వల్ల మచ్చలు తగ్గుతాయి. ఎందుకంటే, ఉప్పులో పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి.




మొటిమలు.. ఉప్పునీటితో ముఖాన్ని క్లీన్ చేస్తే బ్యాక్టీరియా తగ్గుతుది. ఇది చర్మంపై ఉన్న హెూల్స్‌ని తగ్గించుకోవచ్చు. దీని వల్ల చర్మ రంధ్రాల్లో పేరుకుపోయిన సెబమ్, నూనెలని గ్రహిస్తుంది. ఇది చర్మాన్ని డీటాక్సిఫై చేసి చర్మంలోని మలినాలను తగ్గించి మొటిమలని దూరం చేస్తుంది. ఇది మీ చర్మాన్ని క్లియర్‌గా మెరిసేలా చేస్తుంది.

స్కిన్ డీటాక్స్.. ఉప్పుని వాడడం వల్ల చర్మ రంధ్రాలు

# చర్మంపై మొటిమలు,రంధ్రాలు తగ్గుతాయి...




చొచ్చుకుని పోయి చర్మాన్ని దెబ్బతినకుండా బాగు చేస్తుంది. చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. చర్మాన్ని కాంతివంతంగా చేస్తుంది. పునరుజ్జీవనం కోసం.. సెన్సిటీవ్ స్కిన్ ఉన్నవారు కూడా మీ స్కిన్ రోటీన్‌లో ఉప్పుని వాడొచ్చు. దీని వల్ల చర్మ కణాలు పునరుజ్జీవింపజేస్తుంది. చర్మాన్ని కూడా మృదువుగా చేస్తుంది. ఎక్స్‌ఫోలియేషన్.. ఉప్పు చర్మంపై చక్కని ఎక్స్‌ఫోలియేటర్‌గ పనిచేస్తుంది. దీనిని స్క్రబ్‌లా వాడడం వల్ల చనిపోయిన చర్మ కణాలను ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. చర్మాన్ని పునరుజ్జీవింపజేస్తుంది. ఓవర్ లాక్స్ చర్మాన్ని టైట్ చేస్తుంది. చర్మాన్ని మృదువుగా చేస్తుంది. ఫేషియల్ టోనర్.. ఉప్పు నీటిని షేషియల్ టోనర్‌గా వాడొచ్చు. ఇలా వాడితే చర్మంపై ఉన్న రంధ్రాలు తగ్గుతాయి. చర్మ రంధ్రాలలోని ఆయిల్‌ని ఎక్స్‌ఫోలియేట్ చేయడంలో ఉప్పు నీటికి ఉంది. ఈ నీటితో ముఖాన్ని కడిగితే చాలా మంచిది. ముఖ్యంగా మేకప్ వేసుకునే ముందు ఈ నీటితో క్లీన్ చేసుకోవడం మంచిది. ప్యాక్ కోసం.. ఉప్పుని వాడి ఫేస్ ప్యాక్ కూడా వేసుకోవచ్చు. ఇందుకోసం ఎప్సమ్ సాల్ట్‌ని చర్మ సమస్యలని తగ్గించి చర్మాన్ని ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తుంది. కాబట్టి, రెగ్యులర్‌గా మీరు ఎప్సమ్ సాల్ట్‌ని మీరు వేసుకునే ప్యాక్స్‌లో కలిపి వాడొచ్చు. దీని వల్ల మీ స్కిన్ మెరుస్తుంది.




# ఫైట్స్ చేస్తున్న

## మన శంకర వర ప్రసాద్‌గారు

చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం మన శంకర వర ప్రసాద్‌గారు 'పండగకు వస్తున్నారు' అనే ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ మూవీని అనిల్ రావిపూడి డైరెక్ట్ చేస్తున్నాడు. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుంది. తాజాగా ఈ మూవీకి సంబంధించిన ఆసక్తిక వార్త ఒకటి బయటకు వచ్చింది.

ప్రస్తుతం అనిల్ రావిపూడి టీం చిరంజీవిపై వచ్చే ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్టు సమాచారం. ఈ సీక్వెన్స్ ఫిలింనగర్ గోల్ఫ్ కోర్ట్ వల్ల షురూ కాగా.. మరో రెండు రోజుల పాటు షూటింగ్ కొనసాగనుందట. ఈ షెడ్యూల్‌తో చిరంజీవికి సంబంధించిన టాకీ పార్ట్ పూర్తి కానుందని ఇన్‌సైడ్ టాక్. ఇప్పటికే విడుదల చేసిన మీసాల పిల్ల సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ చిత్రాన్ని సాహు గారపాటి, సుస్మిత కొణిదెల-విష్ణు ప్రసాద్ హోం బ్యానర్ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీని 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనుండగా.. రిలీజ్ డేట్‌పై మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.







# దేశంలో సగం మంది నన్ను చంపాలని చూశారు

దకేరళ స్టోరీపై ఆదాశర్మ తాజా కామెంట్స్

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంటారు నటి అదా శర్మ. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది కేరళ స్టోరీ 2023లో విడుదలైన ఈ సినిమా సినీ, రాజకీయ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ చిత్రం విడుదలైనప్పుడు దేశంలో సగం మంది తనను చంపాలని చూశారని అదా శర్మ తాజాగా వెల్లడించారు. రిస్క్ ఉన్న పాత్రలు చేసినప్పుడే కెరీర్‌కు మరింత విలువ పెరుగుతుంది. '1920' సినిమాతో నేను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. నా తొలి చిత్రమే పెద్ద సాహోసోపేతమని నేను భావిస్తాను. 'ది కేరళ స్టోరీ' విడుదలయ్యే వరకూ నాకు మంచి స్క్రిప్ట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసేదాన్ని. ఆ చిత్రం తర్వాత నా కెరీర్ మారిపోయింది. దాని తర్వాత 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' చేశాను. ఈ రెండు చిత్రాలు విడుదలైనప్పుడు బెదిరింపులు ఎదుర్కొన్నాను. దేశంలో సగం మంది నన్ను చంపాలని కోరుకున్నారు. మిగతా సగం మంది నాపై ప్రశంసలు కురిపించారు. వారంతా నన్ను రక్షించారు' అని అదా తెలిపారు. స్క్రిప్ట్ ఎంపిక గురించి అదా మాట్లాడుతూ సవాలుతో కూడినవి మాత్రమే ఇష్టపడతానన్నారు. 'పాత్రలో భావోద్వేగం లేకపోతే నాకు నచ్చదు. యాక్షన్ సన్నివేశాలు ఉండాలి. నేను చేసే పాత్రలో ఎమోషన్ టచ్ ఉండాలి. అది చూసి నా కుటుంబం ఒకింత ఆందోళన చెందాలి. అవన్నీ లేకపోతే ఇక ఆ పాత్ర చేయడం ఎందుకు అని నాకు అనిపిస్తుందని అదా శర్మ చెప్పారు.



# ఆహ్వానితులకు మాత్రమే ప్రవేశం

దర్శకుడు రాజమౌళి వీడియో ప్రకటన

ప్రిన్స్ మహేశ్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఎసెస్ఎంబి సినిమాకు సంబంధించిన ఈవెంట్ ఉంటుందా ఉండదా? అనే చర్చ రెండు రోజులుగా జరుగుతోంది. వరల్డ్ వైడ్ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టుకుని జియో హాట్ స్టార్ తో ఈ ఈవెంట్ ను రాజమౌళి బృందం ఎ÷-లాన్ చేసింది. నవంబర్ 15వ తేదీకి ఈ మూవీపై హైప్ పెంచుతూ ఒక్కో పాత్రను పరిచయం చేస్తూ వస్తోంది. ఇప్పటికే శ్రుతీహాసన్ పాడిన పాటను రివీల్ చేసిన టీమ్, తాజాగా ప్రియాంక చోప్రా లుక్ ను సైతం విడుదల చేసింది. ఇదిలా ఉంటే... ఢిల్లీలో జరిగిన బాంబ్ బ్లాస్ నేపథ్యంలో గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ ఉండకపోవచ్చుననే ప్రచారం రెండు రోజులుగా జరుగుతోంది. దీనికి రాజమౌళి తెర దించారు. ఖచ్చితంగా ఈ వేడుక ఉంటుందని హామీ ఇచ్చారు. కాకపోతే... ఇది పబ్లిక్ ఫంక్షన్ కాదని, కేవలం ఆహ్వానితులకు మాత్రమే అక్కడ ప్రవేశం ఉంటుందని, రామోజీ ఫిల్మ్ సిటీకి ఎవరు ఏ మార్గం గుండా రావాల్సి ఉంటుందనే విషయంలో రాజమౌళి ఓ వీడియో ద్వారా వివరించారు.



# ధర్మేంద్ర ఇంటిముందు మీడియా

**ఆగ్రహం వ్యక్తం చేసిన తనయుడు సన్నీ**



బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ మీడియాపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఆయన తన సహనాన్ని కోల్పోయి .. నోటి మాట జారారు. ముంబైలోని ఇంటి ముందు వేచి చూస్తున్న మీడియా, ఫోటోగ్రాఫర్లపై అసహనాన్ని వ్యక్తం చేశారు. సీనియర్ నటుడు ధర్మేంద్ర ప్రస్తుతం ఇంట్లోనే చికిత్స పొందుతున్నారు. బ్రీచ్ క్యాండీ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయిన ధర్మేంద్రకు ఇంటి వైద్యం అందిస్తున్నారు. అయితే కవరేజీకి వెళ్లిన మీడియా.. సన్నీ డియోల్ ఇంటి ముందే పడిగాపులు కాచింది. ఆ సమయంలో మీడియాను ఉద్దేశిస్తూ సన్నీ కాస్త ఆగ్రహానికి లోనయ్యాడు. చేతులు జోడించి మరీ సన్నీ డియోల్ మీడియాను తిట్టేశాడు. మీకు సిగ్గుగా అనిపించడం లేదా, మీకూ తల్లితండ్రులు, పిల్లలు లేరా, సిగ్గుగా ఎందుకు లేదని సన్నీ అన్నారు. ధర్మేంద్ర గురించి న్యూస్‌ను ప్రచురించే ఉద్దేశంతో కొన్ని రోజుల నుంచి ఫ్యామిలీ ఇంటి ముందే మీడియా ఎదురుచూస్తున్నది. దీంతో తీవ్ర ఫ్రస్టేషన్‌కు గురైన సన్నీ డియోల్ తనదైన స్టయిల్‌లో తన కోపాన్ని వ్యక్తం చేవృాడు. ప్రైవసీ ఇవ్వాలంటూ కోరాడు.



# దర్శకత్వం చేస్తానంటున్న రానా

నటుడు రానా తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు. తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి అభిప్రయాలు పంచుకున్నాడు. వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు. నటుడిగా, నిర్మాతగా, పంపిణీదారుడిగా సినిమా రంగం గురించి పూర్తి అవగాహన ఉన్న రానా మెగాఫోన్ పడితే చిరకాల కోరికను నెరవేర్చుకున్నవాడు అవుతాడు. రానా దర్శకత్వం వహించే సినిమాను ఓన్ బ్యానర్ లో చేస్తాడా? బయటి నిర్మాణ సంస్థలో చేస్తాడా అనేది తెలియాల్సి ఉంది. అలానే తాను డైరెక్ట్ చేసే సినిమాలో రానా నటిస్తాడా? లేకపోతే కేవలం దర్శకత్వానికే పరిమితం అవుతాడా? అన్నది చూడాలి.




# నాని, రామ్‌చరణ్‌లతో దుల్కర్ పోటీ

ముగ్గురు సినిమాలు వచ్చే ఏడాదికి విడుదల

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోని వివిధ భాషల్లో తమకంటూ సెఫరేటు ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు టాలీవుడ్ యాక్టర్లు రాంచరణ్, నాని, మాలీవుడ్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. యాక్టింగ్‌కు సంబంధించి ఈ ముగ్గురిలో ఎవరి స్టైల్ వారిదే.. ఈ స్టార్ హీరోల సినిమాలు ఒకేసారి బరిలోకి దిగితే ఎలా ఉంటుంది. అవును ఇప్పుడు ఆ వార్తే ఒకటి ఫిలింనగర్ సర్కిల్ లో రౌండప్ చేస్తోంది. దుల్కర్ సల్మాన్ నటించిన కాంత 14న ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిసిందే. దుల్కర్ సల్మాన్ మరోవైపు పవన్ సాదినేని డైరెక్షన్‌లో ఆకాశంలో ఒక తార సినిమాలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమా రాంచరణ్, నాని ప్రాజెక్టులతో కలిసి 2026లో విడుదల కానుందంటూ వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. నాని నటిస్తోన్న చిత్రం ది ప్యారడైజ్. ఈ మూవీ శ్రీరామ నవమి కానుకగా 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది. ఈ మూవీ 2026 మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా టాక్ ప్రకారం దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న ఆకాశంలో ఒక తార కూడా ఇదే సీజన్‌లో విడుదలకు రెడీ అవుతుందట. ఒకవేళ ఇదే నిజమైతే రాంచరణ్, నాని నుంచి దుల్కర్ సల్మాన్‌కు గట్టి పోటీ ఉండబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.





Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,